ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం★★

Regd. A-389.

ఆంధ్రభూమి చందాలు

| | పోస్టుద్వారా | స్థానికంగా |
|---|---|---|
| సంవత్సరానికి | రు. 28-00 | రు. 23-00 |
| అర్ధ సంవత్సరానికి | రు. 15-00 | రు. 12-00 |
| మూడు నెలలకు | రు. 8-00 | రు. 6-25 |

# ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

| | |
|---|---|
| క్యాబినెట్‌లో 5వ అంగుళం వరకు కాలం అంగుళానికి | 4-00 |
| కంట్రాక్టు 100 అంగుళాలు 12 నెలలకు | 3-00 |
| కంపెనీలు పెండర్లు, కొత్త వ్యాపారులు | 6-00 |
| కంపెనీ అధ్యక్షవ్యాపారులు | 4-00 |

నంపుటి 3: సంచిక 350 * సికిందరాబాద్ 25-9-1963 బుధవారం * 6 పేజీలు: 7 నయా పైసలు

110731

# మరి మూడు రాష్ట్రాలలో నాయకుల ఎన్నికలు పూర్తి

## గాంధీ జయంతినాడు నూతన మంత్రి వర్గాల ప్రమాణ స్వీకారం

### డిసెంబర్ మొదటి వారంలో కొత్త కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 (యు.ఎన్.ఐ)

శ్రీ సంజీవయ్య స్థానంలో కొత్త కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక డిసెంబర్ మొదటి వారానికి పూర్తి అవుతుంది.

వచ్చే బడ్జెట్ సమావేశం లోపల కొత్త అధ్యక్షుడు ఆ పీఠాన్ని వ్యవహరించాలనుకుంటూ తెలుసుకోగలగడానికి వీలుగా ఇలా గడువు ఎన్నికలు ఆలస్యమేనని బాటి అయినా చేయడానికి అవకాశం లేదని ఎ.ఐ.సి.సి. వర్గాలవారు పేర్కొన్నారు.

ఇది ఇలా ఉండగా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం బి.పి.సి. అధ్యక్షుడు శ్రీ అతుల్యఘోష్ పేరును ప్రతిపాదిస్తూ కలకత్తాలో శ్రీ ఎస్. కె. పాటిల్ చేసిన ప్రకటనం ఎంతసేపు దృష్టికి వచ్చినదని, ఈ ప్రతిపాదన అధిష్ఠానవర్గానికి ఆశ్చర్యాన్ని కలిగించినదని తెలుస్తున్నది.

### విశాఖపట్నం కార్మాగారానికి 36 వేల నికరలాభం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 (పి.టి.ఐ)

విశాఖపట్నంలోని హిందుస్థాన్ పౌండ్రీ కార్మాగారానికి గత మార్చితో ముగిసిన సంవత్సరంలో మామూలు డివిడెండు పోగా 36 వేల రూపాయలు మిగిలాయి. తత్ఫలితంగా 36,762 రూపాయల నికర లాభం వచ్చినట్లు డైరెక్టర్ల నివేదికలో వెల్లడించబడినది.

డైరెక్టర్ల 11వ వార్షిక సమావేశం రేపు జరిగినప్పుడు ఆ నివేదిక సమర్పించారు.

ఈ లాభం ముఖ్యంగా పౌండ్రీ మరమ్మతు ద్వారా సాధ్యమైనది.

కంపెనీకి లోగడ సంభవించిన మొత్తం నష్టం గత సంవత్సరం ఆఖరున 8.25 లక్షలు ఉండగా అది మొన్నటి సంవత్సరంలో 50-3 లక్షలకు తగ్గినది.

### మధ్యప్రదేశ్‌లో డి.పి. మిశ్రా, బీహార్‌లో కె. బి. సాహే, మద్రాసులో భక్తవత్సలం గెలుపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24

కామరాజ్ పథకాన్ని అనుసరించి ముఖ్యమంత్రులు పదవీ విరమణ చేయనున్న మూడు రాష్ట్రాలలో (మదరాసు, బీహార్, మధ్యప్రదేశ్) నూతన నాయకుల ఎన్నిక కార్యక్రమం నేడు పరిసమాప్తమైంది.

శ్రీ ఆర్. వి. స్వామి కాంగ్రెస్ మద్దతు ఓడించి, శ్రీ భక్తవత్సలం మద్రాసు పార్టీ నూతన నాయకుడుగా ఎన్నికైనారు.

బీహార్‌లో ప్రజాశీల శ్రీ ముఖ్యమంత్రి శ్రీ సాహే, శ్రీ బీర్‌చంద్ పటేల్‌ను ఓడించి పార్టీ నాయకుడుగా ఎన్నికైనారు.

మధ్యప్రదేశ్ మాజీ హోమ్ మంత్రి శ్రీ డి. పి. మిశ్రా శ్రీ కైలాస్ జైన్‌ను ఓడించి పార్టీ నూతన నాయకుడుగా ఎన్నికైనారు.

ఈ మూడు రాష్ట్రాలలోను నూతన నాయకులు ఎన్నిక కావడంతో ముఖ్యమంత్రులు పదవీ విరమణ చేయనున్న రాష్ట్రాలలోను అయిదు రాష్ట్రాలలో నూతన నాయకులను ఎన్నుకునే కార్యక్రమం సమాప్తమైనట్లవుతుంది. ఇక, ఒక్క కాశ్మీర్ రాష్ట్రంలో మాత్రం నూతన నాయకుని ఎన్నిక జరగవలసి ఉన్నది.

శ్రీ బక్షీ గులాం మహమ్మద్ పదవీ విరమణ చేయడానికి కేంద్ర నాయకత్వం ఆమోదించిన విషయం పాఠకులకు విదితమే.

బీహార్, మధ్యప్రదేశ్, మద్రాసు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలు తమ నూతన నాయకుని నేడు ఎన్నుకోగా యు.పి.లో ఎన్నిక శనివారం నాడు జరిగినట్లు సోమవారం నాడు జరిగినది.

కొత్త నాయకులు వీరు బీహార్; శ్రీ కె. బి. సాహే, మధ్యప్రదేశ్; శ్రీ డి. పి. మిశ్రా, మద్రాసు; శ్రీ ఎమ్. భక్తవత్సలం యు.పి, శ్రీమతి సుచేతా కృపలాని, ఒరిస్సా; శ్రీ బిరేన్ మిశ్రా.

ఈ ఐదు రాష్ట్రాలలో నూతన మంత్రి వర్గాలు గాంధీ జయంతి నాడు ప్రమాణ స్వీకారం చేస్తాయి.

మొదట అనుకొన్నట్టుగా కాకుండా మద్రాసులో శ్రీ ఎమ్ భక్తవత్సలంతో శ్రీ ఆర్. స్వామివాధన్ పోటీ చేశారు.

తొలుత ఉత్తరప్రదేశ్, ఒరిస్సాలలో బీహార్, మధ్యప్రదేశాలలో కూడా పోటీల నివారణకు ఏ.ఐ.సి.సి. "పరిశీలకులు" చేసిన ప్రయత్నాలు విఫలంకాగా రహస్యబ్యాలెట్ పద్ధతిద్వారా పోటీదారుల బలాబలాలు ముందుగా తెల్సి మెజారిటీ పొందిన అభ్యర్థిని తత్ఫలితంగా జరిగిన పార్టీ సమావేశంలో "ఏకగ్రీవంగా" ఎన్నిక చేయించారు.

#### బీహార్

బీహార్‌లో శ్రీ ఎస్. కె. పాటిల్ ఎన్నికను నిర్వహించారు. ప్లానింగ్ మంత్రి శ్రీ సాహేకు 170 వోటు అత్యధిక మంత్రి శ్రీ వి.ఆర్. పటేల్‌కు 90 వోట్లు వచ్చినట్లు తెలుస్తున్నది.

#### మధ్యప్రదేశ్

మధ్యప్రదేశ్‌లో పూర్వపు మధ్యప్రదేశ్ రాష్ట్ర హోమ్ మంత్రిగా ఉన్న శ్రీ డి.పి. మిశ్రాను 88 మంది సభ్యులు బలపరచారు. ఆయనతో పోటీ చేసిన శ్రీ తఖ్తమల్ జైన్‌కు 64 వోట్లు వచ్చాయి. శ్రీ జగజీవన్ రామ్ రహస్య వోటింగ్ ద్వారా అభ్యర్థుల బలాబలాలు తెల్పారు అనంతరం జరిగిన పార్టీ సమావేశంలో ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ వి. ఆర్. మాండ్లోయ్ నాయకత్వానికి శ్రీ మిశ్రా పేరును ప్రతిపాదించగా పోటీదారులలో ఒకరైన శ్రీ కైలాస్ బలపరచారు. అనంతరం శ్రీ మిశ్రా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించడం జరిగింది.

#### "తప్పుకోడానికి సిద్ధమే"

పార్టీ లాంఛనంగా సమావేశమైనప్పుడు శ్రీ మిశ్రా డాక్టర్ కైలాస్ నాథ్ కట్జూను గమక ఏకగ్రీవంగా నాయకత్వానికి ఎన్నుకోవడానికి అంగీకరిస్తే తాను తప్పుకోడానికి ఇష్టపడి సిద్ధమేనని ప్రకటించారు. కాని ఈ ప్రతిపాదనపట్ల ప్రత్యర్థి వర్గం ఎటువంటి ఆసక్తి చూపక పోవడంతో ఆయనను లాంఛనంగా ఎన్నుకోవడం జరిగింది.

### వారాంతానికి మంత్రి వర్గాలపై పార్లమెంటరీ బోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 (పి.టి.ఐ)

ఉత్తర ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, మద్రాసు రాష్ట్రాలలో మంత్రి వర్గాల ఏర్పాటుపై తుది నిర్ణయం గైకొనే నిమిత్తం కాంగ్రెస్ సెంట్రల్ పార్లమెంటరీ బోర్డు ఈ

(మిగతా రేపు పేజీలో)

### మెదక్ జిల్లా రత్నాపురం గ్రామం వద్ద విమాన ప్రమాదం

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, సెప్టెంబరు 24

మెదక్ జిల్లా రత్నాపూర్ అనే గ్రామం సమీపంలో సిన్న ఉదయం ఒక విమానం కూలిపోయినట్టు వేడెక్కడికో వార్త అధికార వార్తలవలన తెలుసున్నది. ఆ విమానం ఒక పొలంలో కూలిపోయినట్టు ఆ ప్రాంతంలో కొంతమంది ప్రత్యక్షసాక్షులు తెలుపుతున్నారు.

పైలట్ సురక్షితుడు అయిన మృతి చెందాడని ప్రమాద వివరాలు అధికారులు స్వాధీనపరచుకున్నారు.

### శ్రీ త్రివేదికి ప్లానింగ్ కమిషన్ తాత్కాలిక డిప్యూటీ చైర్మన్ పదవి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 (పి.టి.ఐ)

రెండు నెలలలో విదేశాల నుండి తిరిగివచ్చి ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్‌గా శ్రీ అశోక్ మెహతా బాధ్యత వుచ్చుకోనేవరకూ ప్లానింగ్ కమిషన్ సీనియర్ సభ్యుడు శ్రీ సి.ఎమ్. త్రివేది ఈ కమిషన్ డిప్యూటీ చైర్మన్‌గా వ్యవహరించగలరని పేడెక్కడ అధికార పూర్వకంగా తెలియవచ్చింది. శ్రీ జి.ఎల్. నందా సలహాపై ఈ ఏర్పాటు చేయబడింది. ఈ కమిషన్ డిప్యూటీ చైర్మన్‌గా పని చేయడానికి సమయం దొరకడం కష్టమని శ్రీ నందా ప్రధాని నెహ్రూకు లేఖ వ్రాసినట్టు తెలుస్తున్నది.

ప్లానింగ్ శాఖ మంత్రి శ్రీ బి.ఆర్. భగత్ కూడా ప్లానింగ్ కమిషన్ సభ్యులుగా ఉంటారని కూడా తెలుస్తున్నది.

## గాంధీజీ సత్యాగ్రహ తత్వానికి మరోరూపమే కామరాజ్ పథకం

### నగర కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అభిభాషణ

హైదరాబాద్, సెప్టెంబర్ 24

కామరాజ్ పథకం దేశంలో ఒక నూతన జాగృతిని సృష్టించగలదని కేంద్ర సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖ మాజీ మంత్రి శ్రీ గోపాలరెడ్డి నేడు ఇక్కడ అభిభాషించారు.

అరుగురు కేంద్ర మంత్రులు, ఆరుగురు రాష్ట్ర ముఖ్యమంత్రులు, పదవి పరిత్యాగం చేయడమంటే అది సామాన్యమైన విషయమేమికాదని గాంధీజీ గతంలో జరిపిన ఉపవాస ప్రయత్నాలవలె ఈ మహత్తర చర్య కాంగ్రెస్ వాదులలో నూతన ఆలోచనా పథాలను ప్రేరేపించ చేయగలదని ఆయన వర్ణించారు.

శ్రీ గోపాలరెడ్డి నేడు ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ పై విధంగా అభిభాషించారు.

#### సత్యాగ్రహం నూతన రూపం

ఈ పదవి పరిత్యాగ కార్యక్రమం ఒక విధంగా సత్యాగ్రహానికి నూతన రూపమని చెప్పవచ్చు నని ఆయన అన్నారు.

"ఎంతో ప్రాణవరంగా భావించిన పదవులను పరిత్యజించడమంటే అది సామాన్యమైన విషయంకాదు. అధికార చక్రాన్ని తిప్పకలిగిన కేంద్ర ఆర్థిక మంత్రి, హోమ్ మంత్రి వంటివారు పదవి త్యాగంచేసి, సాధారణ ప్రజల ప్రక్కన నిలిచినట్లయితే ఈ సంఘటన కొన్ని ఫలితాలు ఇవ్వగలదనడంలో ఎట్టి సందేహం లేదు ఈ దృష్టిలో కామరాజ్ చూచినట్లవుతే పదవి పరిత్యాగం ఒక విధంగా సత్యాగ్రహమే అవుతుంది, అని శ్రీ గోపాలరెడ్డి వివరించారు.

#### శ్రీరాముని ఆదర్శం

ఈ సందర్భంలో శ్రీ గోపాలరెడ్డి రామాయణ గాథను సోదాహరణంగా ప్రస్తావించి తాను అధిరోహించమన్న సింహాసనాన్ని పరిత్యజించి అరణ్యవాసానికి సిద్ధపడడంలో శ్రీ రాముని ఔన్నత్యం ఉన్నదని అన్నారు.

కామరాజ్ పథకం త్యాగసేవా శీలానికి ఉద్దీప కారణం కాగలదని పదవీ వ్యామోహాన్ని, పోటీని ఈ పథకం అరికట్టగలదని ఆయన అన్నారు

పశ్చిమ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు. పరిత్యాగానికి కాంగ్రెస్ పిలుపునిచ్చినప్పుడల్లా గోపాలరెడ్డి ముందుకువచ్చి తమ సంసిద్ధతను తెలుపుతూ వచ్చారని శ్రీ బ్రహ్మయ్య ప్రశంసించారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సమావేశానికి హాజరైనారు.

### రోదసీ యాత్రికునికి తొలి సంతానం

మాస్కో, సెప్టెంబర్ 24 (ఎ. పి)

సోవియెట్ రోదసీ యాత్రికుడు గెర్మన్ టిటోవ్‌కు నేడు ఆడబిడ్డ జన్మించినది. భూ ప్రదక్షిణం చేసి వచ్చిన తర్వాత ఏ రోదసీ యాత్రికుని కైనా సంతానం కలగడం ఇదే ప్రథమం.

గెర్మన్ టిటోవ్ 1961 ఆగస్టు 6 తేదీన తన కక్ష్యలో ప్రవేశించి 25 గంటలలో 17 ప్రదక్షిణాలుచేసి చరిత్రను సృష్టించారు. టిటోవ్ దంపతులకు ఇది తొలి సంతానం.

### "పాటిల్ ప్రసంగం దురదృష్టకరం"

శ్రీమతి ఇందిరాగాంధీ వ్యాఖ్య

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 (యు.ఎన్.ఐ)

కామరాజ్ పథకం విషయంతో సైపకా అనే విషయంపై ఇప్పుడేదీ వ్యక్తపరచడం తొందరపడడమే కాగలదని శ్రీమతి ఇందిరా గాంధీ నేడిక్కడ అన్నారు. కామరాజ్ పథకంపై పాటిల్ చేసిన విమర్శలు గురించి ప్రశ్నించగా ఆయన వ్యాఖ్యలు దురదృష్టకరమైనవని శ్రీమతి ఇందిరా గాంధీ అన్నారు.

కామరాజ్ పథకాన్ని ప్రతిపాదించినప్పుడు దానికి శ్రీ పాటిల్ మద్దతుగా వ్యవహరించారని ప్రతిపాదకుడు (శ్రీ కామరాజ్) సమర్థకుడు (శ్రీ పాటిల్) కూడా పదవీ విరమణ చేయవలసి ఉంటుందని ఆయనకు అప్పుడు స్పష్టంచేశారు అని కూడా శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

### విదేశ సాయంలేకుండా ఆటోమేటిక్ రైఫిళ్ల ఉత్పత్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 (పి.టి.ఐ)

కలకత్తా సమీపంలోని ఇషాపూర్ రైఫిళ్ల ఫ్యాక్టరీలో ఇప్పుడు భారీ యెత్తున తయారవుతున్న సెమి ఆటోమెటిక్ రైఫిళ్ల ప్రయోగం విదేశాలలో తయారైన సమేలిరకం రైఫిళ్లకు ఎంతమాత్రం తీసిపోదని నిపుణులు విస్తృతంగా పేర్కొంటున్నట్టు తెలుస్తున్నది.

మరో మూడు నెలల కాలంలో ఆ ఫ్యాక్టరీ గరిష్ఠ స్థాయిలో అంటే నెలకు 3500 సెమిఆటోమేటిక్ రైఫిళ్ల ఉత్పత్తి లక్ష్యాన్ని అందుకొంటుంది.

ఈ రైఫిల్ నమూనాను తొలిసారిగా గత అక్టోబర్ నెలలో [illegible] చారు. దీనికి విదేశీయుల సహాయం ఎంతమాత్రం తీసుకోనలేదు.

సెమి ఆటోమెటిక్ రైఫిళ్ల కొలతలు భారత సైన్యం ఇదివరకే వాడుతున్న "బోల్ట్ ఆక్షన్" రైఫిళ్ళకూడా తయారు చేస్తున్నవి ఇటువంటి రెండు రకాల రైఫిళ్ళు కలిపి రోజుకు 250 తయారవుతున్నాయి.

## భాషా అడ్డంకులను అధిగమించడం సులభ సాధ్యమే

—రాష్ట్రపతి

కలకత్తా, సెప్టెంబర్ 24 (పి. టి. ఐ)

దేశంలోని వివిధ భాషలను అభ్యసించాలనే సంకల్పమూ, కృత నిశ్చయమూ ప్రజలకు ఉండే పక్షంలో భాషలపరమైన నెలకొన్న అడ్డంకులను అధిగమించడం సులభ సాధ్యమని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు ఇక్కడ అన్నారు.

నిఖిల బంగ-భాషా ప్రచార సమితి వజ్రోత్సవానికి అధ్యక్షత వహిస్తూ ఆయన పై విధంగా అన్నారు

"ఒకటి రెండు భాషల కంటె మించి అభ్యసించడం కష్టమనేది తప్పుడు అభిప్రాయం. అరడజను భాషలు పేర్చిన ప్రజలు ప్రపంచంలో ప్రతి ప్రాంతంలోనూ ఉన్నారు" అని రాష్ట్రపతి అన్నారు.

ఈ సమితి నిర్వహించిన వివిధ పరీక్షలలో కృతార్థులైన విద్యార్థులకు డిప్లమాలు, సర్టిఫికెట్లు, పతకాలు రాష్ట్రపతి ప్రదానంచేశారు.

పశ్చిమబెంగాల్ గవర్నర్ శ్రీమతి పద్మజానాయుడు, కేంద్రవిద్యామంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్, ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ సభ్యులు ఈ వజ్రోత్సవానికి హాజరైనారు.

కృతార్థులైన విద్యార్థులను అభినందిస్తూ రష్యా, జపాన్, అమెరికా విద్యార్థుల ప్రసంగాలను ప్రస్తావించి వారు బెంగాలీ వారుకాదని నమ్మడం కష్టమని రాష్ట్రపతి అన్నారు. వారి పదఉచ్చారణ, యాసకదలిక ప్రతిదీ కూడా వారు బెంగాలీలేనని స్ఫురింపచేస్తుందని ఆయన అన్నారు. వివిధ భాషల అధ్యయనం వల్ల విశాల ప్రపంచపౌరులమనే భావం కలుగుతుందని ఆయన అన్నారు

ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ వందన సమర్పణ చేశారు.

సంగీత పాఠశాలల "వజ్రోత్సవాన్ని" ఇతర కావల ప్రజలలో వ్యాపింపచేయడం, భారత దేశంలోని వివిధ భాషా వర్గాల మధ్య సోదరభావాన్ని పెంపొందించడం ఈ సంస్థ ఆశయం. ఈ సంస్థను 1938 లో స్థాపించారు.

### భరత్ స్మారక భవనానికి రాష్ట్రపతి శంకుస్థాపన

సముఖ నటులా రచయిత శరత్ చంద్రచటర్జీ స్మారక చిహ్నంగా నెలకొల్పుతున్న భవనానికి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు ఇక్కడ శంకుస్థాపన చేశారు.

పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీమతి పద్మజానాయుడు ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, కేంద్ర విద్యామంత్రి శ్రీ హుమాయూన్ కబీర్, ప్రముఖుల

(మిగతా రేపు పేజీలో)

### మాస్కో ఒడంబడికకు అమెరికా సెనేట్ ధ్రువీకరణ

వాషింగ్టన్, సెప్టెంబర్ 24 (రాయిటర్)

అమెరికా పరిమిత, రష్యాలు ఇటీవల మాస్కోలో కుదుర్చుకొన్న అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికను అమెరికా సెనేట్ నేడు ధ్రువీకరించింది.

## పారిశ్రామిక విస్తరణ కార్యక్రమాల పరిశీలనకు కమిటీ

### కేంద్ర సలహా సంఘ సమావేశంలో (శ్రీ) కనుంగో ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 (పి. టి. ఐ.)

పరిశ్రమల అభివృద్ధి, విస్తరణ చట్టం కింద పారిశ్రామిక సంస్థల విస్తరణ కార్యక్రమాలను నిర్దేశించే నిబంధనలు అమలుజరుగుతున్న పద్ధతిని పరిశీలించే నిమిత్తం అధికార, అధికారేతర సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటుచేయనున్నారు.

మౌలిక యంత్రాంగం దిగుమతికి సంబంధించిన పరిశ్రమలు జారీ చేయడానికి అనుమతి, విదేశ పెట్టుబడులు సహకారం మొదలైన అంశాలను పరిశీలించి అన్యాయం నివారణకు మార్గాలను ఈ కమిటీ సూచిస్తుందని పారిశ్రామిక వ్యవహారాల కేంద్ర సలహామండలి సమావేశంలో కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ కనుంగో వివరించారు

టక్కులు మోటారుకార్ల అమలు ధరల పరిశ్రమల విషయంలో స్వదేశీయ ప్రణాళిక కార్యక్రమాలను అమలు జరపడానికి రానున్న నెలలలో తగు చర్యలు గైకొనగలమని శ్రీ కనుంగో వివరించారు.

ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు ప్లానింగ్ కమిషన్ సభ్యులు, వివిధ మంత్రిత్వ శాఖల కార్యదర్శులు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, కార్మిక నాయకులుపాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తి నిరఖరారు కాకపోవడమన్నదే పరిశ్రమ మెరుగు పడిందని, ముఖ్యమైన ఈ రెండురంగాలలో విస్తరణ కార్యక్రమాలను అనుకు జరపగలమని మంత్రి అన్నారు.

విద్యుచ్ఛక్తి ఉత్పాదన పరిస్థితి కూడా మెరుగు పడిందని ఆయన వివరించారు

అల్యూమినియం పరిశ్రమను విస్తృతం చేసే కార్యక్రమాలను త్వరలోనే పట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.

### ప్రధాని పరద ప్రాంతాల సందర్శన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24 (పి టి ఐ)

కొహాటక్ జిల్లాలో పరదకెళ్ళి తిన్న పాంగాల్లని మారుమూల గోహ వాలాలు కాలను ప్రధాని శ్రీ నెహ్రూ నేడు విమానంమీద పరిశీలించారు.

కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి (శ్రీ) డాక్టర్ కె. ఎల్. రావు పంజాబు రాష్ట్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ రణ వీర్ సింగ్, పంజాబు ప్రదేశ్ కాంగ్రెసుకమిటి అధ్యక్షుడు శ్రీ భగవత్ దయాళ్ కూడా శ్రీ నెహ్రూతో వచ్చారు.

## ఆహార విధానంపట్ల నిరసనగా కలకత్తాలో హర్తాల్

### పౌర జీవితం పూర్తిగా స్తంభన

కలకత్తా, సెప్టెంబర్ 24

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అహారవిధానానికి నిరసనగా, రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె జరపాలని పోరుతూ కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు ఇచ్చిన పిలుపును పురస్కరించుకొని దుకాణదారులందరూ పన్నెండు గంటలపాటు హర్తాల్ చేయడంతో కలకత్తా నగర జీవితం నేడు స్తంభించి పోయింది.

ఈ హర్తాల్‌ను కమ్యూనిస్టుపార్టీ [illegible] ఆమోదించింది.

"అవాంఛనీయమైన సంఘటనలను" నివారించడం కోసం అధికారులు బస్సులు, ట్రాంలు రాకపోకలను నిలుపుదల చేయడంతో, వగరవిధులన్నీ నేడు నిర్మానుష్యంగా ఉన్నాయి.

నేటి ఉదయంనుంచి, పోలీసు సంఘాలకదలికలు నగరవీధులలో గస్తీ తిరుగుతున్నవి. ప్రధానమైన స్థలాలలో పోలీసులు కాపలా కాస్తున్నారు.

హర్తాల్ నేటి సాయంత్రం 4 గంటలకు సమాప్తమయింది.

ఈ పట్టణపు లెక్కకు చెందిన సినీయాలు నెక్సవీలో రెండు రాకపోకలు కూడా నిలిచిపోయినట్టు తెలుస్తున్నది.

నేటి ఉదయం సినీయాలా నెక్సవీనుంచి బయలుదేరిన 8 రైళ్ళను రోడ్డులో పనిచేస్తున్నవారు సమ్మెదారులు అడ్డుకొన్నారు. సమ్మెదారులు రైలు పట్టాలమీద కూర్చుని రైళ్ళు కదలకుండా సమ్మె

(మిగతా రేపు పేజీలో)

## గోడౌన్ కప్పు కూలి 12 మంది దుర్మరణం

### గుంతకల్ వద్ద దారుణ సంఘటన

హైదరాబాద్, సెప్టెంబర్ 24

నిన్నటి దినం, గుంతకల్ రైల్వే జంక్షన్ వద్ద ఒక గోడౌన్ కప్పు కూలి 12 మంది మరణించినట్టు తెలుస్తున్నది. మరణించిన వారిలో ఇద్దరు పురుషులు, ముగ్గురు స్త్రీలు అయిదుగురు బాలికలు, ఇద్దరు బాలురు ఉన్నారు.

వర్షానికి తలదాచుకోడం కోసం వీరు గోడౌన్‌లోకి వెళ్ళారట. సాధారణంగా కప్పుకూలి వీరు మరణించారు.

## కామరాజ్ పథకం అమలుపై విమర్శలు:

## పాటిల్ ప్రకటనపై ఎఐసిసి పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 (యు.ఎన్.ఐ)

కామరాజ్ పథకం అమలుగురించి మాజీ ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ కలకత్తాలో చేసినప్రసంగం ఎ.ఐ.సి.సి. దృష్టికి వచ్చినదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నేడిక్కడ అన్నారు.

వివిధ పత్రికలలో ప్రచురితమైన శ్రీ పాటిల్ ప్రసంగం పాఠం ప్రతులను ఎ.ఐ.సి.సి. పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు. అయితే పాటిల్ ప్రకటన అధికారపూర్వకంగా నిరసించవలసినదిగా బెంగాల్ పి.సి.సి.ని కోరారన్నవార్తలను ఆయన ఖండించారు.

ఈ పూర్వ ప్రకటన జరిగిన తర్వాత పాటిల్ ప్రసంగంపై శ్రీ సంజీవయ్య ఎటువంటి వ్యాఖ్య చేయలేదు.

కామరాజ్ పథకంవల్ల పరిపాలనా స్థాయి దిగజారినదని, పరిపాలన కుంటి కూడా పోయినదని శ్రీ పాటిల్ అన్నారు. శ్రీ కామరాజ్ అధికారాన్ని తమరాష్ట్రంలో మాత్రమే అమలు జరపలేదని కాని దానివల్ల తమ ప్రభుత్వానికి ఉద్యోగుల రక్షణాధికారాలు అవకాశం లభించినదనికూడా శ్రీ పాటిల్ అన్నారు.

రాష్ట్రాలలో కట్టుదిట్టమైన సమర్థవంతమైన మంత్రి వర్గాలను ఏర్పాటుచేయవలసిన అవసరాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు రాష్ట్ర ముఖ్యమంత్రులకు గట్టిగా నొక్కి చెప్పినదని శ్రీ సంజీవయ్య అన్నారు.

కాశ్మీర్ అసెంబ్లీలో నూతన పార్టీ నాయకుని ఎన్నికకు ఇదే విధి నిర్ణయించినట్లు తెలియ లేదని ఆయన అన్నారు.

### కలకత్తా ప్రసంగంపై పాటిల్ స్పష్టీకరణ

పాట్నా, సెప్టెంబర్ 24 (యు.ఎన్.ఐ)

కామరాజ్ పథకానికి తన హృదయపూర్వక మద్దతును పునరుద్ఘాటిస్తూ మాజీ ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ దాని అమలు జరుగుటకు చాలా కాలం పట్టిన్నదని నేడు వివరించారు.

కామరాజ్ పథకం మొదట ఊహించిన పద్ధతిలో చాలా పదవులకు కలవారుమని కాంగ్రెసును నిత్యవాసమండి కాపాడడానికి చాలా అవసరమైనదని ఆయన అన్నారు.

నిజానికి ఎలిసిన సమావేశంలో కామరాజ్ ప్రసంగం ఈ విధంగా పెట్టనికి నంటినని ఆయన అన్నారు. కలకత్తాలో శనివారం నాడు కామరాజ్ ప్రసంగంలో అ శాన్ని పునః పరిశీలించడం తప్ప పథకానికి వ్యతిరేకంగా ఏమీ అనలేదని అన్నారు

కామరాజ్ పథకంనిట మీ వైఖరి స్పష్టీకరించండి అని పత్రికా విలేకరులు పోరగా ఆయన పై విధంగా చెప్పారు.

### న్యూయార్క్ పత్తి

| | |
|---|---|
| న్యూయార్క్, సెప్టెంబర్ 24 | |
| పాత పంట ధర | శిక్ష — 35 |
| ముగింపు ధర | శిక్ష — 47 |

## పంచాంగం

బుధవారం

25-9-1963

శ్రీశోభకృత్‌నామసంవత్సర అధిక ఆశ్వయుజ శుద్ధ పంచమి సాయం గం 6-10 వరకు, తెల్లవారగలు 12-30 వరకు వర్జ్యం రాత్రి 9-19 మొదలు 11-05 వరకు, సప్తమి తిథి

వ్యాపారస్తులకు-వెడి బంగారాలు పడుదడుకుగా ఉండును ప్రత్తి లు తక్కి నూనెలు తేజి పసుపు, కందులు తక్కి,

రైతులకు:-ఉదయం పశువృద్ధికి మంచి 10-00 గంటల మంచి మరణ యోగము

మంచిచెడ్డలు:- ప్రయాణాలకు, భూములు గృహములు కొనుటకు దసా వేలులు వాయిటకు, కోర్టు వ్యవహారాలకు పెట్టుబడులకు వ్యాపారాలకు మంచిది లలిత కళలకు అధికారులతో వ్యవహరించుటకు సామాన్యంగా ఉండును.

అదృష్ట సంఖ్యలు - 5-3-7

ఆంధ్రభూమి

బుధవారం సెప్టెం. 25-'63

## మార్పులేని పాత పాట!

### శ్రీమతి విజయలక్ష్మి పండిట్

వాషింగ్టన్‌లో పత్రికా ప్రతినిధుల రేడియో గోష్ఠిలో మాటాడుతూ, మన వైదేశిక విధానానికి సంబంధించిన అంశాలుకొన్ని ఉటంకించారు. దక్షిణాఫ్రికా, దక్షిణ వియత్నామ్, కమ్యూనిస్టు చైనా, వగైరా సమస్యలన్నీ ప్రసక్తిలో వచ్చాయి. ఐక్యరాజ్యసమితి నుండి దక్షిణాఫ్రికాను బహిష్కరించే ప్రతిపాదన కనుక వస్తే, అలాంటి ప్రతిపాదనను ఇండియాతప్పక బలపరుస్తుందన్నారు.

అందులో కొత్తదనం ఏమీ లేదు. దక్షిణాఫ్రికా కూ మనకూ ఉన్న సంబంధం యీనాటిదికాదు. ఈ శతాబ్దపు ప్రారంభంలో మహాత్మా గాంధీ అక్కడకు వెళ్ళి అక్కడి వలస భారతీయుల, తక్కిన రంగుజాతుల దురవస్థ చూడలేక ప్రభుత్వాన్ని ప్రతిఘటించిన నాటినుండీ ఒక లంకె ఏర్పడింది. కాలం గడచిన కొద్దీ అక్కడ శ్వేతజాతుల వారి అహంకారం, దౌర్జన్యం పెచ్చు పెరిగి, పాశ్చాత్య దేశాలవారే గర్హించే స్థితికి వచ్చింది. నవీన కాలంలో ఆఫ్రికన్ రాజ్యాలొక్కొక్కటే స్వాతంత్ర్యంపొందుతున్నాయి. ఆఫ్రికా ఖండం మేలుకొంటున్నది. దక్షిణాఫ్రికాలో రంగుజాతులపై జరుగుతున్న హింసాకాండను అరికట్టే మార్గాలను ఆఫ్రికా-ఆసియా రాజ్యాలు అన్వేషిస్తున్నాయి. అంచేత సమితి నుండి దక్షిణాఫ్రికా కిరాతక ప్రభుత్వాన్ని వెలివేసే చర్యను ఇండియా సమర్థించడంలో ఆశ్చర్యం లేదు.

కాని-శ్రీమతి విజయలక్ష్మి పండిట్ చైనాసభ్యత్వం దగ్గరకు వచ్చేసరికి వెనుకటి పాటను తిరిగి పాడడం నిరాశాకరంగా ఉంది; అంతే కాదు మన చైనా విధానం వెనుకనున్న సూత్రాలేమిటో అంతుచిక్కకుండా ఉన్నాయి. చైనా చర్యలను అభినందించడానికైనా సమితిలో సభ్యత్వం ఉండాలని శ్రీమతి పండిట్ అన్నారు. ఆవాదన ప్రకారం చూస్తే, దక్షిణాఫ్రికాకు నైతం అదే సూత్రం వర్తించాలికదా! అభినందించడానికి సమితిలో సభ్యత్వం అవసరమైతే, దక్షిణాఫ్రికాను బహిష్కరించాక, ఆ దేశంలో జరుగుతున్న రాక్షసకృత్యాల గురించి మాటాడే అవకాశం లేనట్లే కదా!

బహిష్కరణ ఉద్దేశం అది కాదు.అనాగరికంగా ప్రవర్తిస్తున్న ప్రభుత్వాలకు సమితిలో సభ్యత్వపు అర్హత లేదని తెలియచేయడం. అదొక పరోక్షమైనశిక్ష అని భావించి ఆఫ్రికా రాజ్యాలు అలా కోరుతున్నాయి. దక్షిణాఫ్రికాది ఒక రకమైన రాక్షస ప్రవర్తన అయితే. చైనా నియంతలది మరొక రకం. మనదేశంపై దురాక్రమణ జరిపి నేటికీ శత్రుత్వంతో వ్యవహరిస్తున్న చైనాను మనం వెనుకవేసుకరావడం కన్న శోచనీయమైనదీ హాస్యాస్పదమైనదీ మరొకటి లేదు. వైదేశిక విధానం అంటే సుమతీ శతకపు నీతులను అనుసరించడమనుకోవడం పసితనం.

దక్షిణాఫ్రికాప్రభుత్వాన్ని మించిన దారుణ చర్యలు టిబెట్ ప్రజలపై చైనా సాగించింది. మొత్తం ఒక జాతి సంస్కృతినే తుడిచిపెట్టి బానిసలను చేసి, అమానుషంగా అణగదొక్కుతున్నది. సమితి ఛార్టరులో పొందుపరుపబడిన మానవ హక్కులనే కమ్యూనిస్టు చైనా చించి చెండాడుతున్నది. యథార్థాన్ని స్వయంగా అనుభవిస్తూ కూడా చైనాకు సభ్యత్వమివ్వాలనడంలోని ఔచిత్యమేమిటో కేంద్ర ప్రభుత్వానికే తెలియాలి. కేవలం అభినందించడానికా? ఇదివరకు దక్షిణాఫ్రికాను ఎన్నిసార్లు అభినందించలేదు? తీవ్రమైన తీర్మానాలు ఆమోదించలేదు? వాటిని దక్షిణాఫ్రికా లెక్కచేసిందా? అలాగే సమితి తీర్మానాలకు పోర్చుగల్ నియంత సాలజార్ చలించాడా? అలాంటి నియంత లెవరూ సమితి అభినందనలకు గడిపరక విలువనివ్వరు. సభ్య ప్రపంచం నుండి వాళ్ళను వెలివైయ్యడ మొక్కటే మార్గం.

సోవియట్ రష్యా నైతం చైనాకు సభ్యత్వం యిప్పించడంకోసం యిప్పుడంతగా ప్రయత్నించడం లేదు. ముఖావంగా ఊరుకున్నది. ఇప్పుడు చైనాను బుజాని కెత్తుకుని సభ్యత్వ ప్రసక్తి తీసుకువస్తున్నవి ఆల్బేనియా, పాకిస్తాన్ దేశాలు.నికోసియా సమావేశం తర్వాత ఆఫ్రికా-ఆసియా రాజ్యాల సమాఖ్యకు కూడా చైనా నిజస్వరూపం తెలిసింది. ఇండోనీషియా తప్ప మిగతా దేశాలన్నీ చైనా ప్రవర్తనను గర్హించాయి. చైనా రామరామ ఏకాకి అయిపోగా, ఆల్బేనియా, పాకిస్తాన్‌ల వంటి రాజ్యాలను దగ్గరకు తీసుకున్నది. ఇన్ని పరిణామాలు జరిగాక,యింకా మనం పాతపాటనే పాడుతూ ప్రపంచ దేశాలను ఆశ్చర్యచకితుల్ని చేయడమేకాక, చైనా నియంతలకు లోకువవుతున్నాము.ఇంతకూ సమితిలో సభ్యత్వం కావాలనే అభిలాష చైనాకు లేదు. సమితి అంటే గౌరవం లేదు. సోవియట్ రష్యానే ధిక్కరించి హుంకరిస్తున్న చైనా, సమితిని లెక్కచేస్తుందా? వాళ్ళకు లేని అభిలాష మనం కల్పించుకుని తాపత్రయపడడం మన ప్రతిష్ఠకు వన్నెతెచ్చే విధానం కాదు.

## న్యూయార్క్ మాస్కోల మధ్య సరాసరి విమాన సర్వీసుకు అవకాశం

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 24

న్యూయార్క్ మాస్కోల మధ్య నేరుగా వాణిజ్య విమాన సర్వీసు నడపడానికి అమెరికా అంగీకరించ వచ్చునని తెలుస్తున్నది. ఈ భారంలో డిస్కస్ గ్రోమికోతో జరుపనున్న చర్చలలోని ప్రధానాంశంలో ఇది ఒకటి.

# రాజకీయ పర్యావలోకనం

## ప్రపంచ శాంతిని భగ్నం చేయడానికి పెకింగ్ సన్నాహాలు

### శ్రీ యన్. రామన్

చైనా గత సంవత్సరం భారతదేశంపై అనుద్దేశపూర్వకంగా జరిపిన దురాక్రమణ యొక్క అంతర్యాన్ని, దుష్ఫలితాలను ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ 1962 నవంబరు 8న పార్లమెంటులో వివరించారు. ఈ విషయాన్ని అందరూ జాగ్రత్తగా పరిశీలించాలని భారత దేశచరిత్రలోనే గాక ఆసియాఖండ చరిత్రలోనూ, ప్రపంచ చరిత్రలోనూ సూతనధ్యాయం ప్రారంభమైందని భావించాలి. ఈ సంఘర్షణ యొక్క విషమ పరిణామాలు ఆసియా ఖండంపై తప్పక ప్రసరిస్తగలవని అన్నారు.

పెకింగు దుశ్చర్య ఫలితంగా ప్రపంచమంతటా వినమ ఫలితాలు ఏర్పడగలవని శ్రీ నెహ్రూ చెప్పడంలో చైనా దురాక్రమణవల్ల భారత దేశానికి కలుగనున్న నష్టాలను గురించి కొండంతలు చేసి చెప్పడం కాదు. ఆసియా, ఆఫ్రికాలోని కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలకు పెకింగు చర్యలు కలిగించే నష్టాన్ని ఆయన తెలియచెప్పారు.

చైనా దురాక్రమణ ఒంటరి చర్య కాదనీ మావో అనని అనుయాయులూ ఆలోచించి తిరుగుబాటును ప్రపంచంలోని అన్ని దేశాలకు బహిరంగపరచాలన్న వ్యూహంలో అదొక భాగమనీ దీర్ఘకాల సామ్రాజ్యవాదుల కింద, వలసపాలన కింద వుండి కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలో తిరుగుబాటు లేవదీయడానికి పెకింగు పన్నిన కొత్త వ్యూహమనీ శ్రీ నెహ్రూ చెప్పారు. ప్రపంచంలోని రెండు అగ్రరాజ్య కూటాలమధ్య ఉద్రిక్తతను పెంపొందించడం పెకింగు యుద్ధోన్మాదులలోనూ ఒకటి. లేకపోతే ఉత్తిరుగుబాట్ల వ్యాప్తి సాధ్యం కావేదేదు. ఆసియా, ఆఫ్రికాలోని కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు శాంతికోసం తహతహలాడుతున్నాయని పెకింగ్‌కు తెలుసు. మేకతోలు కప్పుకొన్నతోడేలుగా పెకింగు పైకి శాంతి వచనాలు పలుకుతూ లోపల తిరుగుబాట్లు లేవదీయడానికి కుట్ర పన్నుతోంది.

ప్రపంచ రాజకీయ రంగంలో ప్రముఖ పాత్ర వహించాలన్న చైనా ఆశ అడియాస అయింది. అందుకు చైనా అనుసరించిన కపట ఘోరంగా విఫలమయింది. ఈ పాడు పెంగు పథకాలు పుంది. పాశ్చాత్య దేశాలతోనేమి, ప్రాచ్య దేశాలతోనేమి, అసలు దేశాలతోనేమి—ఏవర్గంతోనూ చైనాకు ఏ విషయంలోనూ ఏకాభిప్రాయం లేదు.

చైనాకు ఆఫ్రికా ఆసియా దేశాల పరిచయం కాండుంగ్ మహాసభలోకలిగింది అయితే, ఆ మహాసభలో ప్రతిపాదించబడిన ఉదాత్త సిద్ధాంతాలు, విధానాలలో చైనాకు పనికిలేకపోయింది చైనాకు కావలసిందల్లా, తన ప్రాభవాన్ని చాటి చుకుంటూ ఆయా దేశాలపై తన ప్రభావాన్ని విస్తృత పరుచుకోవడం. జాతీయవాదులమని నిజమైన విప్లవవాదులుగా పరిణమించే వీలులేదని, అందువల్ల కొత్తగా స్వాతంత్ర్యంపొందిన దేశాలలో "సామూహిక పోరాటం"ను రెచ్చగొట్టాలనీ చైనా ఉద్దేశం.

అటి సామూహిక పోరాటాలను ప్రోత్సహించటానికి చైనా అనేక పద్ధతులు అనుసరిస్తోంది. వాటిలో కొన్ని యివి: "శాంతి సోపాన", "మైత్రి" పేరిట ఆయా దేశాలలో ప్రజలలో విప్లవ భావాలను జనింపచేయడం, సాంస్కృతిక బృందాల్ద్వారా పరోక్షమలను ప్రభావితం చేసి చైనా వైపుకు తిప్పుకోవడం, "నవచైనా వార్తా సంస్థ" శాఖల స్థాపనాలు చేయడం, ఆయా దేశాలలో "మైత్రిసంఘాల" స్థాపనాలుచేసి, వాటిని చైనా ప్రచారానికి శాశ్వత వేదికగా ఉపయోగించుకోవడం. కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలో స్వల్ప అలజడులను సైతం కొండంతలుగా వర్ణించి, వాటిని ప్రజావిప్లవాలుగా చిత్రించడం వీటన్నిటినిమించి, జాతీయ వాయకత్వాన్ని దుయ్యబట్టి అప్రతిష్ఠపాలు చేయడం.

ఆఫ్రికా, ఆసియా దేశాల ప్రజల ఆశయాలకు, ఆశలకూ రూపకల్పన చేయగల వ్యక్తి శ్రీ నెహ్రూ అని ప్రపంచ దేశాలన్నీ భావించే కాలమొకటి రోగం పట్టుకున్న చైనాకు మాత్రం ఆయన భారతసామ్రాజ్య విస్తరణవాదిగా కనిపిస్తున్నారు. 1961 వ సంవత్సరాంతంలో "పీపుల్స్ డెయిలీ" పత్రిక సంపాదకీయంలో ఇలా వ్రాసింది అణగదొక్కబడిన దేశాలూ, వలసలూ ఇకనాకాకపోతే రేయిపగ ఒప్పవశంతస్తు పూర్తయి అందుకే విప్లవ చరిత్ర లన్నా, విప్లవసిద్ధాంతాలన్నా ఆ దేశాలలో మోజు హెచ్చుగావుంది చైనా గెరిల్లా యుద్ధ సంప్రదాయాన్ని గురించి కరపత్రాలు ఆఫ్రికా లాటిన్ అమెరికా, ఆసియా దేశాలలో హెచ్చు ప్రచారంలోకి వస్తున్నాయి.

అయితే యీ రకమ సిద్ధాంతాలూ, విధానాలు ఎదురు దెబ్బతీస్తాయని పెకింగ్ పాలకులు కలలో కూడా ఊహించి ఉండబోవచ్చు. నవచైనాను గురించి దాని సందేశం, ఆ దేశం అనుసరించే పద్ధతులను గురించీ హెచ్చుగా తెలుస్తున్న

[మిగత 7వ కాలంలో]

# వినాయకుడి వీణ

ఐదువందల మందికి పైగా కాంగ్రెస్ వాదులు-పెద్దలూ పిన్నలూ అందరూ కలిసి శ్రీ గోపాలరెడ్డిగారికి విమానాశ్రయంలో స్వాగత మిచ్చారంటే ఆశ్చర్యం లేదు. కామరాజ్ పథకం క్రింద రెడ్డిగారిని ప్రధాని, పదవినుండి విడుదల చేశారు. ఆ తరువాత మొదటిసారిగా ఆయన హైదరాబాద్ వస్తూంటే ఆ మాత్రం స్వాగతం చెప్పడం కాంగ్రెస్ వారికి కనీస ధర్మం. 1958లో రాష్ట్రం నీడి కేంద్రానికి వెళ్ళిన పెద్ద తరహా వాయకుడు, అనంతర కార్యక్రమం నిర్ణయించుకోవడానికి స్వరాష్ట్రం వచ్చారు. అంచేత ఆహ్లాదకరంగా అందరూ ఆహ్వానించడం సహజం.

అదీకాక, రెడ్డిగారు నిజమైన "కాస్మాపాలిటన్." అన్ని సంస్కృతుల వారి అభిమానాన్ని చూరగొనగలిగే చాతుర్యం ఆయనకున్నది. ఆగర్భ శ్రీమంతుడు కాబట్టి, సహజంగా అలవడిన దర్జా కొంచెం అహాహా కలిగించి గర్వస్థితియేమోనని తోచినప్పటికీ, ఆయన స్నేహశీలి అని ఉదారహృదయుడని అంతరంగికులకందరికీ తెలుసు, కులీన సంస్కృతి కాంతినిశేషంలో విద్యాభ్యాసం, పాపిశ్యాన్నినివేశం-అన్నీ కలిసి ఆయనను "కాస్మాపాలిటన్" వ్యక్తిగా రూపొందించాయి. ఆయనకు సంగీత సాహిత్యాది గోష్ఠులంటే ఎక్కువ యిష్టమో, రాజకీయాలంటే ఎక్కువ యిష్టమో బహుశా ఆయనే చెప్పలేరేమో కవి జనాశ్రయుడాయన. అలవాటి రెడ్డిరాజుల తీరికి నేటి ప్రజాస్వామిక యుగంలో గోపాలరెడ్డిగారు వారసులై, రాజకీయ సాంస్కృతిక రంగాలు రెండింటిలోనూ ఉదారులుగా భాసిస్తున్నారు.

* * *

రాష్ట్ర రాజకీయాలలోకి రెడ్డిగారు ప్రవేశిస్తారా అనే అంశంపై తరోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. ఎలాగైనా ఆయనను ముగ్గులోకిదింపి రాష్ట్ర కాంగ్రెస్ పారధ్యాన్ని అప్పచెప్పేట్లు చేయాలని కొందరు ప్రయత్నిస్తున్నట్లు వినబడుతుంది. అది ఎంతవరకూ సాధ్యమవేది అటుంచి, ఆయనకు అటువంటి అభిలాష ఉన్నదా అనేది సందేహాస్పదం.

ప్రస్తుతం ఆయన కటువంటి ఉద్దేశం లేనట్లు కనబడుతుంది. రాష్ట్ర రాజకీయ వాతావరణం చూడబోతే గజిబిజిగా ఉంది కామరాజ్ పథకం అంటూ ఎన్ని కబుర్లు పైకి పలుంచినా, ముఖాతగా యిచ్చాలు అలాగే ఉన్నాయి. అలాంటి ఉక్కిరి బిక్కిరి స్థితిలోకి నొచ్చుకు రావడం గోపాలరెడ్డిగారి తత్వానికే వ్యతిరేకం; సమన్వయం చేయలేని రెండు ముఖాలను కూడగట్టుకోవడం. నిరంతరం శ్రమించడం, లేదా తానొక ముఖాను కూడగట్టడం — యిలాంటి కార్యక్రమాన్ని యీరుణంలో ఆయన చేపట్టరేమో ననిపిస్తుంది,

* * *

గోపాలరెడ్డిగారి రాజకీయజీవితాన్ని పరిశీలిస్తే, ఏదో ఒకటి తనకు కావాలని పథకం వేసుకుని అహర్నిశలూ శ్రమించి తనవర్గమంటూ ఒకటి పెంచి, మెట్లు ఎక్కడం ఆయన ప్రవృత్తి కాదని విస్తుంది. కొంచెం శ్రమ పడతారు కాని దేనికోసమూ పరువులెత్తరు. వాటం తట అని—యించుమించు అయాచితంగా వస్తే-స్వీకరించి హుంకారాగా నిర్వహించడానికి ప్రయత్నిస్తారు. కాకపోతే చిన్నబుచ్చుకోరు. హాయిగా, ఖుషీగా ఉంటారు. చిరకాలం నుండి (1920 నుండి అని మొన్నవివరించారు) కాంగ్రెసులో ఉన్నా, రాజకీయ రంగపు విలువలను బట్టి చూస్తే- ఆయన వయస్సులో చిన్న వారికిందే లెక్క. ఐనా దీర్ఘకాలం పదవిలో ఉన్నారు. ఆయన కోరుకోకుండానే- అంటే అదే పరమావధిగా కృషి చేయకుండానే - పదవులు వచ్చాయి. వస్తే కాదనలేదు, కాకపోతే తెంగ పెట్టుకోలేదు. అందుకే, కర్నూలులో ముఖ్యమంత్రిగా ఉన్న తరువాత హైదరాబాదులో మంత్రిగా ఉండడ గానీ, కేంద్రంలో స్టేట్ మంత్రిగా ఉండడంగానీ తమ హోదాకు, ప్రతిష్ఠకు తక్కువ అనుకోలేదు. హోదా అనేది ఆయనకు సహజంగా ఉంది. అంచేత పదవితో ముడిపెట్టుకోలేదు.

* * *

ఆయన రాజకీయ భవిష్యత్తు ఏమిటి?-అంటే యిప్పుడు చెప్పడంకష్టం. 1937లో రాజాజీ మొదటి మంత్రివర్గంలో సభ్యుడుగా ఉన్నప్పటికీ యిప్పటికీ మధ్య చాలా చరిత్ర గడిచిపోయింది ఆయన వ్యక్తిత్వం పెరిగింది. ఆ నాడాయన యింకా వివాహం కాని యువకుడు. (ఆయన వివాహ సందర్భంలో శ్రీ శ్రీ కూడా అభినందన పద్యాలు వ్రాశాడు) నేడు కేంద్రంలో క్యాబినెట్ హోదా మంత్రిగా పదవీ విరమణ చేసిన అగ్రవాయకుడు. కాని పైన పేర్కొన్నట్లు వయస్సులో నడివయస్కుడు. (ఆయన వయస్సు 56) అందువల్ల ప్రస్తుత కార్యక్రమం ఏదైనా అది కాలాన్వితమే నమనోవాలి. ప్రధాని నెహ్రూ 56 సంవత్సరాల వారిని పార్టీపనికి పంపించి 68 సంవత్సరాల వారిని మంత్రివర్గంలోకి తీసుకున్నా, భవిష్యత్తులో మార్పులు రాక తప్పదు.

* * *

ఆ మధ్య రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజుగారు ఒకానొక సభలో ప్రసంగిస్తూ గోపాలరెడ్డిగారు పదవీ విరమణచేసి హైదరాబాదు వస్తే, రాజధాని సాహిత్య, సాంస్కృతిక రంగాలకు పునరుద్దీపన కలుగుతుందన్నారు. ఐతే ఆ రంగాలకు ప్రస్తుతం కొంత ఆశాభంగం తప్పదేమో. శ్రీ రెడ్డిగారు ప్రస్తుతానికి ఢిల్లీలోనే ఉంటూ వెలకు పదిరోజుల పాటు రాష్ట్రం పర్యటిస్తారట. ఏమైనా, గోపాలరెడ్డిగారు రాజకీయాలలో నిర్వహించవలసిన పాత్ర ముందుంది చాలా ఉంటుందనడంలో సందేహంలేదు. తిరిగి ఆయన పదవిలోకివచ్చే వరకూ మాటలు కాక తప్పవు. ఎక్కడ, ఎప్పుడు, అనే ప్రశ్నలకు మరికొంతకాలం నిరీక్షించగానే జవాబులు దొరకవు —(గోరా)

## కాశ్మీర్ సమస్య విషయంలో సోవియెట్ యూనియన్ హామీ

### ఇకముందు కూడా తమ వైఖరిలో మార్పు ఉండబోదని గ్రోమికో పునరుద్ఘాటన

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 24

కాశ్మీర్ సమస్య విషయంలో సోవియెట్ వైఖరి యథాపూర్వకంగానే ఉన్నదని, కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమే నని నాడూ నేడూ కూడా రష్యా విశ్వసిస్తున్నదని, ఇక ముందు కూడా ఈ వైఖరినే అనుసరించగలమని శ్రీ ఆండ్రీగ్రోమికో శ్రీమతి విజయలక్ష్మిపండిట్‌కు తిరిగి హామీనిచ్చారు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ గత శనివారం నాడు, సోవియెట్ విదేశాంగ మంత్రిని కలుసుకొని ఇండియా పాకిస్తాన్ సంబంధాలలో తాజాపరిణామాలను గురించి ఆయనకు వివరించి చెప్పారు.

కాశ్మీర్ సంప్రతింపులు విఫలం కావడం, కాశ్మీర్ సమస్యను గురించి భారత వైఖరి మొదలైన విషయాలను ఆమె శ్రీ గ్రోమికోకు సవిపరంగా తెలిపారు. కాశ్మీర్ సమస్యను పాకిస్తాన్ సమితిలో తీసుకుని వస్తుందని ఇండియా భావించడం లేదని,ఒకవేళ పాకిస్తాన్ ఆ విధంగా చేసినట్లయితే సముచిత సమాధాన మివ్వడానికి ఇండియా సంసిద్ధంగా ఉన్నదని శ్రీమతి విజయలక్ష్మి గ్రోమికోతో అన్నారు.

ఇండియా, సోవియెట్ యూనియన్ పరస్పర సంబంధాలను గురించి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ అన్నారు.

## కమ్యూనిస్ట్ చైనాకు ఇండొనీషియా నుండి రబ్బరు ఎగుమతి

### ఉభయదేశాల మధ్య ఒప్పందంపై సంతకాలు

సింగపూర్, సెప్టెంబర్ 24

రబ్బరు ఎగుమతి చేసే విషయంలో ఇండొనీషియా చైనాతో ఒక ఒప్పందంపై సంతకాలు చేసినట్టు జకార్తా రేడియో ప్రకటన ఒకటి నిన్న తెలియచేసింది.

వాణిజ్య రంగంలో మలేసియాతో ఏర్పడిన విభేదాల కారణంగా చైనాతో ఇండొనీషియా ఈ ఒప్పందం చేసుకున్నట్టు తెలుస్తున్నది ఇంతకుపూర్వం మలేసియా సింగపూర్‌కు రబ్బరు ఎగుమతి చేయడానికిబదులు ఇండొనీషియా ఇకముందు చైనాకు రబ్బరు ఎగుమతి చేస్తుంది.

## వలసపర్మిట్ల ఫోర్జరీ నేరంపై బ్రిటన్‌లో పాక్ జాతీయుని అరెస్టు

బర్మింగ్‌హామ్, సెప్టెంబర్ 24 (రాయిటర్)

బ్రిటన్‌కు వలసవచ్చే నిమిత్తం కార్మికుల పర్మిట్లను ఫోర్జరీ చేసి ఒక్కొక్కటి 50 పౌండ్లకు అమ్మినట్టుగా పాకిస్తాన్ జాతీయుడైన గులామ్ నబీపై స్థానిక మేజిస్ట్రేట్ కోర్టులో ఈ కేసు పెట్టారు.

గులామ్‌నబీ 11 దొంగపర్మిట్లను మహమ్మద్ సిద్దికి అనే మరోపాకిస్తానీయుడికి 600 పౌండ్లకు అమ్మాడనీ, అందులో 116 పౌండు ముందుగానే స్వీకరించాడనీ పోలీసు అధికారి కోర్టులో నివేదించాడు. ఆ పర్మిట్లు ఫోర్జరీ అని తెలిసి తన పొరుగువారికి ఇవ్వమని సిద్దికి అడగగా, నబీ ఒక చెక్కు ఇచ్చాడు. బ్యాంకులో అతనికేమీ పైకం లేకపోవడమే ఆ చెక్కు తిరిగి వచ్చింది.

## యమునా నది వరదల ఉధృతం

ఆగ్రా, సెప్టెంబర్ 24 (పి. టి. ఐ.)

యమునానది యిప్పుడు ప్రమాదకరస్థాయిని దాటి యింకా పైకి పొంగింది. సాయంకాలానికి నీటి మట్టం 501.5 అడుగులువుంది. ప్రమాదస్థాయి సైగా మూడు అడుగుల ఐదు అంగుళాలు నీటి మట్టం పెరిగింది

ఆగ్రా కోట వెలపలి భాగంలో వరదనీరు కాకుతూంది.

నగరంలో మురుగు కాలువలమంచి యమునా నదిలోకి పారే నీరు, వెనుకకు వచ్చిస్తూంది.

మథుర వద్ద ప్రమాద స్థాయికి పైన 6.25 అడుగుల వరకు నీటిమట్టం పెరిగిందని జిల్లా మేజిస్ట్రేటు తెలుపుతున్నారు.

# రష్యా, చైనాల మధ్య సాయుధ సంఘర్షణ అనివార్యం కాగల సూచన

## పశ్చిమరాజ్యాల రాజకీయ పరిశీలకులభావన

లండన్ సెప్టెంబర్ 24

రష్యా చైనా సంబంధాలు నానాటికీ విషమిస్తున్న కారణంగా ఉభయ దేశాల మధ్య సాయుధ సంఘర్షణ తప్పదని పశ్చిమ రాజ్యాల రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

బాహాటికి పెచ్చు పెరిగిపోతున్న చైనా దురాక్రమణ లడ్డాఖ్‌ను రష్యా అరికట్టలేని పరిస్థితిలో ఉన్నది.

వివాదార్హమైన సరిహద్దు నిర్ణయం విషయంలో రష్యా చైనా కొన్ని పట్టుమైన ప్రతిపాదనలు చేయమన్నదని మాస్కో వార్తలు తెలుపుతున్నారు

[శేష భాగం తరువాయి]

కొద్దిఆఫ్రికా, ఆసియా దేశాలలో చైనా పట్ల మోజుకు బదులు చైనా అంటేనే గింపు కలుగుతోంది. 1955, 1958 వంవత్సరాలలో జరిగిన సాంస్కృతిక ప్రతినిధి వర్గాల పర్యటన ఫలితంగా మామ్మార్ మెగోన్ అనే విద్యార్థి పెకింగుకు వెళ్ళారు. ఆయన తన కళ్ళలో గాంచిన పరిస్థితులకు ఎంతో బీభత్సం చెందాడు. అలా ఆయన విసుపోయినందుకుగాను చైనా ఆయనను అభివృద్ధి నిరోధకుడుగా చిత్రించింది. ఎంతో కష్టం మీద స్విట్జర్లాండు, చెకోస్లొవేకియా రాయబారుల తోడ్పాటు పుణ్యమనూ అని ఆయన చైనా నుంచి మరణశిక్షతంగా బయట పడగలిగాడు.

ఆఫ్రికాలో చైనా విధానాలకే గతి పట్టిందో కెమరూన్ ఉదంతాలను పరిశీలిస్తే తెలుస్తుంది. "సిద్ధాంతరీత్యా చైనీయులు కర్కశులతో కలుస్తామంటారు. కాని, ఆచరణలో వారు చేతులు కలిపింది కమ్యూనిజంతో ఎట్టి సంబంధమూ లేని అసంతృప్తవాదులతోనూ, కొండజాతి వర్గాలతోనూను" అని ప్రసిద్ధ ఆఫ్రికా వ్యవహారాల వ్యాఖ్యాత ఒకరు వ్రాశారు.

చైనా దుష్టబుద్ధి, దురుద్దేశాలూ, వాటాలూ సర్వులకూ విదితమయ్యాయి. కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలన్నీ చైనా అసలు ఉద్దేశాలను గ్రహించాయి. భారతదేశంపై చైనా అకారణంగా, నీతినియమాలకు తిలోదకాలిచ్చి దాడి జరిపినప్పుడూ, శాంతికోసం కృషిచేస్తూ, అలీన విధానానికి మూలస్తంభంగా నిలిచిన శ్రీ నెహ్రూను "అమెరికా తొత్తు" అని దూషణ చేసినప్పుడూ, చివరకు అణుయుద్ధం బారినుండి ప్రపంచాన్ని గడిచేందుకు జరుగుతున్న కృషిని కపటనాటకమని వర్ణించినప్పుడూ చైనా నిజస్వరూపం సర్వ ప్రపంచానికీ పూర్తిగా కళ్ళకు కట్టినట్టయింది.

# ఇండియా పరిశ్రమలకు చెకోస్లవేకియా ఇతోధిక సహాయం

## ఉభయదేశాలమధ్య వాణిజ్యసంబంధాలు నానాటికి పెరుగుతున్నవని లోక్‌సభ స్పీకర్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24

ఇండియా పారిశ్రామికాభివృద్ధికి సహాయం చేసినందుకుగాను, చెకోస్లవేకియాకు లోక్‌సభ స్పీకర్ సర్దార్ హుకుమ్‌సింగ్ భారతదేశం తరుపున కృతజ్ఞతను వ్యక్తంచేసారు.

"మీట్ చెకోస్లవేకియా" అనే ఫొటోల ఎగ్జిబిషన్‌కు ప్రారంభోత్సవం చేస్తూ సర్దార్ హుకుమ్‌సింగ్ పైవిధంగా కృతజ్ఞతను వ్యక్తం చేసారు.

ఇండియా చెకోస్లవేకియాల మధ్య వాణిజ్యం 1963 వ సంవత్సరాంతానికి 14 కోట్ల రూపాయలమేరకు పెరగగలదని ఆయన అన్నారు.

తృతీయ, చతుర్థ ప్రణాళికల కాలంలో ఇండియాకు చెకోస్లవేకియానుండి 60 కోట్లరూపాయల రుణం లభించే అవకాశం ఉన్నదని, శ్రీ మసూరాయ్ సా చెకోస్లవేకియా పర్యటన జరిపినప్పుడు ఈ విషయంలో సూచన అందిందని ఆయన అన్నారు.

## విజయవాడలో తొలి ట్రాఫిక్ సిగ్నల్‌కు ప్రారంభం

విజయవాడ, సెప్టెంబర్ 24 (పి. టి. ఐ.)

విజయవాడలో మొట్టమొదటి ఎలక్ట్రిక్ ట్రాఫిక్ సిగ్నల్ ను ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ జనరల్ శ్రీ బలాదండసింగ్ నిన్న రాత్రి ప్రారంభించారు.

సుమారు మూడువేల రూపాయలు ఖరీదు చేసే యీ పరికరాలని రోటరీ క్లబ్. వారు సమాజ సేవాపథకం క్రింద బహుమతిగా యిచ్చారు.

ఈ సిగ్నల్ ప్రారంభించగానే ప్రధానమంగా పట్టణ పురప్రముఖ సంఘస్థులు శ్రీ యస్ యమ్. ఎ. ఖుద్దూస్ తదితరులు సంకేతాల ననుసరించి, నడవించారు

అంతకు ముందు స్థానిక రోటరీ క్లబ్ సభ్యుల మధ్యలోంచి మాటాడుతూ రోటరీ క్లబ్ వంటి జాతీయ రోడ్డు నియంత్రణలకు ట్రాఫిక్ నిబంధనలకు తెలియజేయటంలో మంచి పనిని చేసి వారు సమాజ సేవా కార్యక్రమాలకు గుర్తింపుకట్టు చేయగలవు" అని శ్రీ ప్రహ్లాదసింగ్ అన్నారు.

## జీవనవాణి

### కమలాపురంలో బస్సు షెల్టర్ ఆవశ్యకత

ఆర్యా,

కమలాపురం బస్సుస్టాండ్ వద్ద ప్రయాణీకుల విశ్రాంతి భవనం లేకపోవడం వలన ప్రజలు చాలా యిబ్బంది పడుతున్నారు, హుజూరాబాద్ నుండి పర్కాల్ ద్వారా హనుమకొండకు వెళ్ళే బస్సులను బాగ్లింటిని, ఆర్. టి. సి. వారు యీ రూటులో నడిపించడం జరుగుతోంది. బస్సులు సరైన వేళకు రాక, పోష్టు సక్రమంగా అందక ప్రజలు యిబ్బందులకు లోనౌతున్నారు. ఇక్కడి బస్సుస్టాండ్‌లో విశ్రాంతి భవనాన్ని నిర్మించాల్సిన అవసరాలని వివరిస్తూ యిదివరకే ఆర్. టి. సి అధికారులకు విజ్ఞప్తి చేశాం కాని వారు యింతవరకూ ఏ చర్యా తీసుకోలేదు. ఈ రూటులో యీ ఒక్క బస్సుస్టాండ్‌లో తప్ప మిగిలిన అన్ని బస్సుస్టాండ్లలోను విశ్రాంతి భవనాలున్నాయి. ఆర్. టి. సి. అధికారులు యీ విషయాన్ని వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ప్రార్థిస్తున్నాను.

వి. కాశీనాథం

కమలాపురం

* * *

### సదాశివపేట రోడ్ల దుస్థితి

ఆర్యా!

సదాశివప

# ప్రచ్ఛన్న యుద్ధంలోకి ఇండియానులాగడమే చైనా ఉద్దేశ్యం

## ఎ. పి. విలేకరితో ఇంటర్వ్యూలో నెహ్రూ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 (ఎ. పి)

అంతర్జాతీయ ప్రచ్ఛన్నయుద్ధంలో ఏ కూటమిలోను చేరరాదనే ఇండియా తటస్థ విధానాన్ని సమ్ముచేయడమే కమ్యూనిస్టు చైనా ప్రధాన లక్ష్యమని ప్రధాని నెహ్రూ అన్నారు.

ఈ ఉద్దేశంతోనే ఆసియా, ఆఫ్రికా రాజ్యాల దృష్టిలో ఇండియాను న్యూనతపరచేందుకు, ఆదేశాలపై తమ పలుకుబడిని పెంచుకోవేందుకు, సోవియెట్ విధానాలను వాస్యాస్పదంగావించేందుకు భారత సరిహద్దులపై చైనా సైనిక ఒత్తిడులను కల్పించింది- అని ప్రధాని నెహ్రూ వివరించారు.

ఎ.పి. ప్రత్యేక విలేకరితో నిన్న జరిగిన ఇంటర్వ్యూలో ప్రధాని నెహ్రూ ఆసియాలో నేడు శరవేగంతో సంభవిస్తున్న పరిణామాలను వివరించారు.

ఇండియాపై చైనా దాడిని వివరిస్తూ, "ఇండియా తటస్థదేశంగా భావించడానికి వీలులేని పరిస్థితిని కల్పించాలని చైనీస్ సర్వవిధాలా యత్నిస్తున్నారు" అని ప్రధాని అన్నారు.

"కేవలం వారికి లొంగిగా పడదు నెహ్రూ సోషలిజం, నెహ్రూ విధానాలు అంటూ వారు వ్యాపాలు ప్రచురిస్తూనే ఉన్నారు"అని ప్రధాని అన్నారు.

"అయితే ప్రధానంగా వారి పైరంపర్యతోనే. అది సైద్ధాంతికం కాదు. వారి జాతీయ ప్రయోజనాలపై మర్షణ ఏర్పడింది.

"పారిశ్రామికంగా చైనా అభివృద్ధికి తోడ్పడగల దేశం రష్యా ఒక్కటే. ఆ సహాయం నిలిపివేత చైనీయులకు ఆగ్రహం కలిగించింది. మేమంటే వారికి గిట్టకపోవడంవల్ల, శాంతియుత సహజీవనంకాని, శాంతస్థితికాని ఆచరణ సాధ్యంకావని రష్యాకు రుజువుపరచాలని వారు అనుకొన్నందువల్ల చైనా మాపైన విరుచుకుపడ్డది. ఈ విషయంలో వారు అలిగినే వ్యవహరించారు." అని ప్రధాని నెహ్రూ అన్నారు

రష్యా, చైనాలమధ్య పూర్తిగా తెగదెంపులు జరిగే దశ నిమీపించింది అయినా ఇది అంత త్వరలో సంభవమని తాము భావించడం లేదు- అని ప్రధాని వివరించారు.

రష్యా, చైనా దేశాల ప్రజలు నేడు పరస్పరంతి వంగా ద్వేషించుకొంటున్నారని ప్రధాని అన్నారు.

ప్రశ్న: కమ్యూనిస్టు చైనా ద్వేషం ఇండియాపై ఒత్తిడులను తీవ్రం చేయడానికి దారి తీస్తుందా?

ప్రధాని నెహ్రూ తమ కోటు జేబుల్లోని ఎర్రగులాబీ పువ్వును తెతి వేళ్ళతో నవరించుకొంటూ తీవ్రయోచనలో మునిగ్గులై యీలా సమాధానమిచ్చారు:-

ఒ తిడులు అధిక మౌతాయో లేదో నేను చెప్పలేను. అదికాక చైనీస్ ఏమి చేయమన్నారనే విషయంపై ఎవరు జోస్యం చెప్పజాలరు.

ప్రశ్న: చైనా తిరిగి విజృంభిస్తే ఎదుర్కొనడానికి ఇండియా సంసిద్ధంగా ఉన్నదా?

మందహాస వదనులై ప్రధాని ఇలా సమాధానం చెప్పారు:— ఆశించ తగినంత గా మేమునంసిద్ధంగానే వున్నాము."

22 తేదీ సాయంత్రం 7 గంటలకు లైబ్రరీ సెంటరులో మవర్లఘంటాకంకణ బిరుదాంకితులైన శ్రీ గుడిపాటి సాంబయ్యచే పాటకచేరి జరుపబడినది- ఉద్యోగవిజయములు, చిత్రనళీయము త్యహారిశ్చంద్రలో కొన్ని పద్యములు పాడి పాఠకులు తమ గానకళా నైపుణ్యమును, నటనా చాతుర్యమును 3 గంటలు ప్రదర్శించి గ్రామస్థులను రంజింపజేసారు - అనంతరం శ్రీయుతులు జాస్తి భాస్కరరావు, తంగిరాల కృష్ణ ప్రసాద్ ప్రసంగిస్తూ సాంబయ్య పాడిన పూలు పూర్వపటులై శ్రీయుతులు బెల్లంకొండ మల్యారావు డి. వి. మల్యారావు జ్ఞాపకము వచ్చినారనిన్న, యీ రోజులలో భాషా పాండిత్యముగల నటులు కరువై పోయినారని, కనుక అటువంటి నటులను ప్రభుత్వం ప్రోత్సహించవలెనని కోరినారు-శ్రీయుతులు వల్లూరు జగన్మోహనరావు, జాస్తి భాస్కరరావు పాటయ్యకు పర్సు బహూకరించినారు.

## కోడాడు ఉన్నతపాఠశాల విద్యార్థి సంఘం ప్రారంభోత్సవం

కోడాడు, సెప్టెంబరు 24

ఈ నెల 21వ తేదీన కోడాడు పాఠశాల విద్యార్థి ఎసోసియేషన్ ప్రారంభోత్సవము శ్రీ ఎ. కాళ్లప్రసాద్ దీపం వెలిగించి ఈ సమావేశమునకు శ్రీ పి. లక్ష్మీనారాయణ (ప్రధానోపాధ్యాయులు) అధ్యక్షత వహించిరి.

(శ్రీ) ఎస్. వెంకటేశ్వర్లు, (శ్రీ) శ్రీధర్ రావు (ఉపాధ్యాయులు) మరియు (శ్రీ) శ్రీహరి (పర్యవేక్షణ విస్తరణాధికారి విద్యా సంఘ పాలనాధ్యక్షతను గూర్చి ప్రసంగించారు. నూతనాధ్యక్షులైన ఎస్. వీర్ మహమ్మద్ విద్యార్థి ఎసోసియేషన్, విద్యాభివృద్ధిని గూర్చి ఉపన్యసించెను. కార్యదర్శియైన వై. వెంకయ్య కృతజ్ఞతాభివందనముతో సమావేశము ముగిసింది

ఈ కింది కార్యవర్గము ఏకగ్రీవముగా ఎన్నికైనది -

అధ్యక్షులు- ఎస్. వీర్ మహమ్మద్ (10వ తరగతి) కార్యదర్శి- వై. వెంకయ్య (10వ తరగతి) సహాయ కార్యదర్శి- ఎ. జాన్ (9వ తరగతి) గేమ్స్ కార్యదర్శి- పి. పౌల్ సీతయ్య (10వ తరగతి) లిటరేరీ గ్రూప్ కార్యదర్శి- జి. కోటయ్య (9వ తరగతి) సాంస్కృతిక కార్యక్రమాల కార్యదర్శి,- పి. శరీందర్ రావు (9వ తరగతి).

## కార్మికుల బాధ్యతలు

### శ్రీ వేదుల వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

రాజమండ్రి, సెప్టెంబర్ 24

భారత జాతీయ కార్మిక కాంగ్రెసు ఆంధ్రప్రదేశ్ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ వేదుల జగన్నాధరావు నిన్న సాయంత్రం విశ్రమహాలులో శ్రీ మేడూరి సత్యనారాయణ అధ్యక్షతను జరిగిన సమావేశంలో జాతీయ కార్మికసంఘాల కార్యకర్తలకు కార్మిక సంఘాలలో వారువిర్వహించాల్సినకార్యతల గురించి ముచ్చటించారు

శ్రీయుతులు కలబతి రామారావు గొల్లా సదాశివరావు వేమూరి వెంకట సుబ్బారావు (ఆంధ్రశాఖ కార్యాధ్యక్షులు)గార్లు కూడా ప్రసంగించారు.

శ్రీ వేదుల (శ్రీ) వి వి. మల్యారావు గార్లు ఐ. ఎల్ టి డి. కంపెనీ డిపోలు మూసివేయడమూ నిర్బంధితగించుపాలు అవ్వాయమని ప్రకటన చేశారు.

## ముఠా కార్మికుల వృత్తి - నిబంధనలు

(ఆంధ్రభూమి విలేకరి)

రాజమండ్రి, సెప్టెంబర్ 24

మన రాష్ట్రంలోని జట్టు - ముఠా కార్మికుల వృత్తి-నిబంధనలు ఎట్లున్నవో విచారించుటకుగాను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే నియమించ బడ్డ ఉపసంఘంవారు. శ్రీ కె. విశ్వనాధరెడ్డి (అధ్యక్షులు-కార్మిక శాఖ) శ్రీ వేదుల జగన్నాధరావు (జాతీయ కార్మిక కాంగ్రెసు ఆంధ్ర శాఖ కార్యదర్శి పనివారి ప్రతినిధి). శ్రీ శ్రీధర వామన నాయర్ (డి బి ఆర్. మిల్లు కార్మికుల యజమానుల ప్రతినిధి), నిన్నటిరోజున యిక్కడకు వచ్చారు. స్థానికజట్టు, సంఘ ప్రతినిధులూ, పట్టణ వాణిజ్య మండలి ప్రతినిధులూ వారిని కలుసుకొని స్థానిక పరిస్థితులు వివరించారు.

## చేనేత కార్మికులకు కనీస వేతనం నిర్ణయించాలి

### శ్రీ అక్కల కోటయ్య విజ్ఞప్తి

రాపాడు, సెప్టెంబర్ 24

ఆంధ్రదేశేత కాంగ్రెస్ వ్యవస్థాపక కార్యదర్శి (శ్రీ) అక్కల కోటయ్య యీ రోజు యిచట జరిగిన రాపాడు చేనేత సహకారసంఘ సర్వసభ్య సమావేశములో ఉపన్యసిస్తూ చేనేత పారిశ్రామికులకు కూడ కనీస వేతనము నిర్ణయించవలెనని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

గుంటూరు జిల్లాలోని రాపాడు గ్రామంలోని చేనేత సహకార ఉత్పత్తి విక్రయ సంఘ సర్వసభ్య సమావేశములో నూతన ముగ సంఘానికి శ్రీ పోలిశెట్టి రామస్వామి అధ్యక్షుడుగను శ్రీ బోనిన వెంకటేశ్వరు కార్యదర్శిగను శ్రీయుతులు బండి వారాయణ, యలవాటి అక్కయ్య, కర్రి మత్తయ్య, వల్లా వెంకటప్పయ్య, గంటి వాగయ్య (పాలకవర్గ సభ్యులు) డైరెక్టరుగ ఏకగ్రీవముగ ఎన్నికైరి.

ఈ సంఘము రెండు సంవత్సరముల క్రిందట స్థాపించబడినప్పటికి తగిన పెట్టుబడి ధనములేక యింతవరకు సరిగా పని చేయలేక పోయినదని, యీ సంఘ సభ్యులందరకు పని పూర్తిగా చూపించ వలయునంటే రు. 15000/— పెట్టుబడి కావాలని కాని రిజర్వు బ్యాంకు వారి రు 5000/—పెట్టుబడిమాత్రమే లభించినదని శ్రీ అక్కల కోటయ్య చెప్పిరి.

పెద పెద్ద చేనేత కేంద్రములంతా గూడ గ్రామాలలోనున్న చేనేత సంఘాల ప్రభుత్వము ఎక్కువగ పెట్టుబడిపెట్టవలెనని, పెద్దపెద్ద కేంద్రాలలో సహకార సంఘాలే గాక తగినంత పెట్టుబడి పెటి మగ్గాలకు పని చెప్పగలిగిన మాస్టరు నివర్సు వున్నారని, గ్రామాలలో అటువంటి అవకాశాలు లేనందువలన గ్రామాలలో నున్న చేనేత పారిశ్రామికులు చాల పూడువున పనిలేక యితర కూలి పనులకు వెళ్ళవలసి వస్తున్నదని, ప్రభుత్వం యీ అవసరాలను గురించి గ్రామాల్లో నున్న చేనేత సంఘాలకు అవసరమైన పెట్టుబడి తప్పక పెట్టవలయునని శ్రీ కోటయ్య ఉపన్యసించి.

ఇంతవరకు చేనేతవారి జీవితము తుపానులో చిక్కుకున్న పాచవ దనుగువున్నదని ఎప్పటికప్పుడు పోగేగోనూలు, రంగుల ధరల కారణంగానో జట్టు విడుదలకాక కారణంగానో, చేనేత వస్త్రములధరలు తగ్గడంవల్లనో చేనేత పారిశ్రామికుల పరిస్థితులు దుర్భరములు తున్నదని, అంతేగాక రోజు రోజుకు పెరిగే ఆహారపదార్థాల ధరల కారణముగాకూడ వారి జీవితం అస్తవ్యస్తముగ సాగుచున్నదని, యీ దుస్థితిని అరికట్టాలంటే చేనేతవారికి కనిష వేతనాన్ని నిర్ణయించి, సహకార సంఘాలద్వారా మొదట వానిని అమలు పరచుటకు మార్గాలను ఆలోచించాలని, ప్రభుత్వమునకు శ్రీ అక్కల కోటయ్య విజ్ఞప్తిచేశారు

సభ్యులకు, సమావేశానికివచ్చిన పెదలకు అల్పాహారవిందు గావించబడింది. ఛాయాచిత్రముకూడ తీయబడింది. శ్రీ చుండూరి అప్పారావు (మేనేజరు) వందన సమర్పణతో సమావేశము ముగిసినది.

## తాడేపల్లిగూడెంలో విద్యుచ్ఛక్తి సౌకర్యాలు

తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 24

పట్టణంలో విద్యుత్ పథకాన్ని తొందరగా పూర్తిచేయవలసిన ఆవశ్యకతను గూర్చి ఎలక్ట్రిసిటీ చీఫ్ యింజనీర్ శ్రీ సి లక్ష్మీపతికి మునిసిపల్ ఛైర్మన్ డాక్టర్ కోడె వెంకటరావు మునిసిపల్ కమీషనర్ శ్రీ బాలకృష్ణారావు, విన్నవించారు.

మునిసిపాలిటీ వారు బచ్చికంగా యిచ్చే రుణం అందినవెంటనే పని తొందరగా పూర్తిచేస్తామ, చీఫ్ యింజనీర్ హామీనిచ్చారు. ఈ రుణాన్ని 5 సంవత్సరాల తరువాత 3 శాతం వడ్డీతో మునిసిపాలిటీకి తిరిగి యిచ్చివేస్తారు.

## లావోస్‌పట్ల ఇతోధిక శ్రద్ధఅవసరం

బ్రిటన్ రయ్యిలకు ఫోమావిజ్ఞప్తి

వాషింగ్టన్, సెప్టెంబరు 24

తనదేశ సమస్యలను పరిష్కరించే విషయంలో జనీవాసభ సహాధ్యక్షులైన బ్రిటన్ రష్యాలు మరింత శ్రద్ధా సక్తులను చూపడం అవసరమని లావోస్ ప్రధాని ప్రిన్స్ సౌవన్నఫామా నిన్న పత్రికా విలేకరులతో చెప్పారు

పనుతం వాషింగ్టన్‌లో పర్యటన జరుపుతున్న ప్రిన్స్ ఫామా, వెస్టర్ట్ న్యూస్‌డీలో సంగతి పులు జరిపిన అనంతరం ఒక ప్రకటనచేస్తూ పై విధంగా విజ్ఞప్తిచేశారు.

## ఆగస్టు నెలలో జవుళి మిల్లులలో ఉత్పత్తి

బొంబాయి, సెప్టెంబర్ 24

ఈ యేడు ఆగస్టు నెలలో జవుళిమిల్లులలో 7 కోటి 30 లక్షల కిలోగ్రాములు నూలూ 36 కోట్ల 20 లక్షల మీటర్ల వస్త్రం ఉత్పత్తి అయినట్లు తాత్కాలికంగా అంచనా వేయబడిందని జవుళి కమిషనర్ కార్యాలయం వారు ఈ రోజున యిక్కడ జారీచేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు, నూలు వస్త్ర పరిశ్రమకు చెందిన మిలులు ఈ యేడు ఆగస్టు నెలాఖరుకు వికయం కాకుండా 1 లక్ష 42 వేలు మెట్రిక్ టన్నుల వికయి చలడి అయితే యింకా రవాణా చేయకుండా వున్నవి) 1 లక్ష 63 వేల మెట్రిక్ టన్నులు, వస్త్రం నిల్వ వున్నట్లు అంచనా వేశారు.

## దక్షిణాఫ్రికాతో ఆర్థిక సంబంధాల రద్దుకు ఈజిప్ట్ నిర్ణయం

కైరో, సెప్టెంబర్ 24 (రాయిటర్)

దక్షిణాఫ్రికాతో ఆర్థిక సంబంధాలను తెగతెంపులు చేసుకోవడానికి ఐక్య అరబ్ రిపబ్లిక్ నిర్ణయించినట్లు ఆర్థిక మంత్రి (శ్రీ) అహమ్మద్ జెండీ గత రాత్రి ప్రకటించారు.

## అమెరికాలో రహస్య ఉపగ్రహ ప్రయోగం

వాండెన్‌బర్గ్ వైమానికస్థావరం (కాలిఫోర్నియా) సెప్టెంబర్ 24 (ఏపీ) రహస్య ఉపగ్రహాన్ని అమెరికా వైమానికదళం నిన్న ఇక్కడ అంతరిక్షంలోకి ప్రయోగించింది.

"థార్-ఎజెనా" ఉపగ్రహాన్ని ప్రయోగించినట్లు అప్పటి. ఈ విషయంలో మరిట్టి వివరాలేవీ అధికారులు వెల్లడించ లేదు.

## దక్షిణాఫ్రికాలో ఇజ్రాయెల్ రాయబారి ఉపసంహరణ

తెల్ అవీవ్, సెప్టెంబరు 24 (పి. టి. ఐ)

ఈ మధ్య ఐక్యరాజ్య సమితిలో జాతి విచక్షణ విధానాలను వ్యతిరేకిస్తూ ఆమోదించబడిన తీర్మానాల ననుసరించి దక్షిణాఫ్రికాలో తన రాయబారిని ఇజ్రాయెల్ స్వదేశానికిరప్పించింది.

అయితే దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకోలేదు దక్షిణాఫ్రికాలో ఇజ్రాయెల్ ప్రతినిధిగా ఒక దౌత్యాధికారి స్థాయి ఉద్యోగి ఉంటారు.

# వాణిజ్య భూమి

## సిరిపూర్ పేపర్ మిల్స్ షేర్లకు గిరాకీ

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (పి టి ఐ)

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజిలో సిరిపూర్ పేపర్ మిల్ షేర్లకు వేడి గిరాకీ పొడచూపింది ఈ మిల్లు షేరు ఒక్కటి 12.62తో ప్రారంభమై ముగింపు సమయానికి 12-55కు తగ్గింది

### ముగింపు ధరలు

ఆర్ సిరిపూర్ పేపర్ మిల్ 12.55 రాలిస్ 124-00, శేష్ ఇండస్ట్రీస్ 6-90, స్పిన్నర్ 0-12, వైజాగ్ 914-50.

# నగర మార్కెట్

## కొత్తూరి సీతయ్య గుప్త

ఫోన్: 41255

100కిలోగ్రాముల తూకం

మంగళవారం 24-9-63

| | | |
|---|---|---|
| సన్నబియ్యంబోగి | 64-00 | 76-00 |
| దొడ్డు బియ్యం | 52-00 | 54-00 |
| గొట్టె బియ్యం | 49-00 | 50-00 |
| అక్కులు | 66-00 | 60-00 |
| 19 నెం బియ్యం | 52-00 | 58-00 |
| ఢిల్లీ గోధుమలు | 64-00 | 66-00 |
| తెల్ల జొన్నలు | 40-00 | 44-00 |
| చట్టి జొన్నలు | 29-00 | 36-00 |
| పచ్చ | 32-00 | 34-00 |
| పసుపు | 180-00 | 152-00 |
| పెద్ద కందులు | 68-00 | 75-25 |
| చిన్న కందులు | 62-00 | 70-00 |
| పెసలు కొత్త | 37-00 | 43-00 |
| మినుములు | 57-00 | 60-00 |
| పెసర్లు | 50-00 | 61-00 |
| ఉలవలు | 29-00 | 30-00 |
| బెల్లం | 112-00 | 120-00 |
| మిర్చి | 180-00 | 243-00 |
| చింతపండు | 40-00 | 70-00 |
| ఉల్లిగడ్డ | 23-00 | 29-00 |
| గోధుమలు బి | 58-00 | 65-00 |
| మక్కగోధుమలు | 55-00 | 57-00 |
| కుసుమలు | 49-00 | 49-00 |
| నువ్వులు | 85-00 | 100-00 |
| యిలాతి పలుకు | 80-00 | 87-00 |
| పెద యిలాతి | 112-00 | 116-00 |
| ఆముదాలు | 58-50 | 60-00 |
| పత్తిగింజలు | 38-00 | 86-00 |
| మూటె | 19-50 | |
| పెద కందిపప్పు | 92-00 | 94-00 |
| చిన్న కందిపప్పు | 86-00 | 90-00 |
| మినప పప్పు | 83-00 | 86-00 |
| పెసర పప్పు | 59-00 | 61-00 |
| పెసర పప్పు | 55-00 | 61-00 |
| సిరిపెసర పప్పు | 74-00 | 75-00 |
| లంక పప్పు | 52-00 | 53-00 |
| ధనియాలు | 55-00 | 54-00 |
| ఇలాతి కాయ | 38-00 | 42-00 |

## బొంబాయి మార్కెట్

మంగళవారం 24-9-63

| | |
|---|---|
| బులియన్ వెండి | 286-00 |
| రాగితుక్కు | 580-00 |
| సీసం | 205-00 |
| తగరం | 256-00 |
| పుదీన | 96-00 |
| పాదరసం | 2150 |
| కర్పూరం | 16-00 |
| లవంగాలు | 280-00 |

### నూనె గింజలు రెడి

| | |
|---|---|
| వేరుసెనగ పెద్దది | 49-25 |
| విజాగ్ | 49-25 |
| కోరమాండల్ రెడి | 50-00 |

### నూనెగింజలు (వాయిదా)

| | |
|---|---|
| అవిసె పెద్దవి | 88-25 |
| చిన్నవి | 86-50 |
| ఆముదాలు (మహారాష్ట్ర) | 81-50 |
| " పెద్దవి | 80-50 |
| వేరుసెనగ నూనె రెడి | 19-25 |
| అవిసెనూనె | 15-60 |
| ఆముదం (మొదటరకం) | 15-75 |
| " (రెండవరకం) | 14-50 |
| మిర్యాలు | 153-00 |
| కొబ్బరినూనె | 28-62 |

## సానప్ప హత్య కేసులో ముద్దాయిల విడుదల

అనంతపూర్, సెప్టెంబర్ 24

సానప్ప హత్యకేసులో, పెద నల్లప్ప రెడ్డిని, మరి ఏడుగురిని విడుదల చేస్తూ అనంతపూర్ సెషన్స్ జడ్జి శ్రీ ఎస్. మధుసూదనరావు శనివారంనాడు తీర్పు యిచ్చారు. ఈ ఎనిమిది మంది మీద 148, 149 302 సెక్షన్లకింద అభియోగాలు తెల్పారు.

ముద్దాయిల వర్గానికి చాయకుడైన కోండారెడ్డిని హత్య చేసినందుకు కసి తీర్చుకోవటానికి పెద నల్లప్పరెడ్డి మరి ఏడుగురు కలసి, పెద వెంకటరెడ్డి యింటో దొరబడారు అతడు పారిపోగా ముద్దాయిలు అతనిని తరిమి మామిడితోటలో పట్టుకుని బల్లెము, కర్రలు, గొడ్డలితో గాయపరచి, హత్య చేశారని, ప్రాసిక్యూషన్ కథనం.

ఈ కేసులో యితర పాదులతో పాటు ఐదుగురు ప్రత్యక్ష సాక్షులని కూడా పరిశీలించారు యీ సాక్షుల సాక్ష్యాన్ని సమర్థించిన న్యాయమూర్తి ముద్దాయిలను విడుదల చేశారు.

శ్రీయుతులు, పి. హనుమంతరావు, పి. అప్పిమూర్తిరావు (శ్రీ) జి. రామలింగారెడ్డి మిగిలిన సుదీర్ఘ యీల తరపున వాదించారు (శ్రీ) కె. వి. వేమారెడ్డి ప్రభుత్వ తరపున కేసు నడిపారు.

## గాంధీ జయంతి నాడు ఒరిస్సా నూతన మంత్రి వర్గ ప్రమాణ స్వీకారం

భువనేశ్వర్, సెప్టెంబర్ 24 (పి. టి. ఐ)

శ్రీ మిత్ర మాతా మంత్రి వర్గ సభ్యులు వచ్చే అక్టోబర్ నెల 2వ తేదీ నాడు ప్రమాణ స్వీకారం చేస్తారని అధికార వర్గాల వల్ల తెలుస్తోంది

రాష్ట్ర అసెంబ్లీ కమిటీ సమావేశ మందిరం నుంచి శ్రీ మిత్ర నెలవిలకు బాగానే బయట వేచియున్న పత్రికా విలేకరులకు ఈ విషయం వెల్లడించారు

శ్రీ మిత్ర శ్రీ పట్నాయక్ తో కూడా కలిసి సిరిపురి వారి గృహానికి వెళ్ళారు. యు. సి. సి సి అధ్యక్షులు శ్రీ బి యస్ కుమార్ పాండి, కాంగ్రెసు మంత్రులు, శ్రీ పట్నాయక్ గృహంలో సమావేశమైరాత్రి చాలా ప్రొద్దుపోయే వరకు సమావేశాలు జరిపారు

## గోద్రెజ్ పోటీలలో బహుమతుల పంపిణీకి తేదీ మార్పు

హైదరాబాద్ సెప్టెంబర్ 24

ఇటీవల ఆంధ్రనగరాలలో జరిగిన గోద్రెజ్ లాక్, పేపింగ్ కాండి, టిల్లర్ పెట్టాక్ స్టాక్ డిస్ప్లే పోటీలలో గెలుపొందినవారికి ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలశాఖామంత్రి శ్రీ యమ్. యస్. లక్ష్మీనరసయ్య బహుమతులను పంచిపెడతారు. ఈ ఉత్సవం అక్టోబరు 12 వ తేదీ మధ్యాహ్నం 3-30 లకు బ్రిందావన్ హోటలులో జరుగుతుంది. (ఇదివరలో యిది అక్టోబరు 3వ తేదీన జరుగుతుందని ప్రకటించారు కాని యిప్పుడు దానిని 12వ తేదీకి మార్పు చేశారు.

## వికారాబాద్‌లో చెరకు ఉత్పత్తిదారుల పరపతి సంఘం

(ఆంధ్రభూమి విలేకరి)

వికారాబాద్, సెప్టెంబర్ 24

గరీబు ఖండసారి పారిశ్రామిక పరిశ్రమను పాలించటానికి ధారూరు కెల్లి ప్రాంతాలకు చెందిన చెరకు ఉత్పత్తిదారులు ఈ నెల 20వ తేదీ నాడు సమావేశం జరిపారు.

వికారాబాద్ పరిశ్రమల ఎక్స్టెన్షన్ ఆఫీసర్ శ్రీ చంద్రశేఖరరావు ఈ పరపతి సంఘం యొక్క ఉద్దేశాలను, ఆదర్శాలను గురించి వివరించగా సమావేశానికి వచ్చిన పలువైమంది చెరకు ఉత్పత్తిదారుల సమావేశంలో ఉపన్యసించారు, వారందరూ ఈ పరపతి సంఘంలో సభ్యులుగా చేరి షేరు కాపిటల్ గా రు 2150లు సమర్పించారు.

రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఈ సంఘాన్ని రిజిస్టరీ చేయాలని, ఖాదీ గ్రామ పరిశ్రమల శాఖ నుండి ఆర్థిక సహాయం చేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

### నూతన కార్యవర్గం

అధ్యక్షులు: శ్రీ వీర భద్రప్ప, ఉపాధ్యక్షులు: శ్రీ వెంకటరెడ్డి, కార్యదర్శి: శ్రీ గాలి రెడ్డి డైరెక్టర్లు: శ్రీ అనంతరెడ్డి, శ్రీ బి గిరప్ప, శ్రీ వి. సంగప్ప, శ్రీ జి. గోవిందు, శ్రీ కె. వెంకటరెడ్డి.

వికారాబాద్ శాఖ, ఖాదీబోర్డు ఇన్స్పెక్టరు శ్రీ నరసింహులు ఈ సమావేశానికి హాజరైనారు.

# వరకట్న దురాచారాన్ని నిర్మూలించాలి

## పొన్నూరు సంస్కృత కళాశాల ప్రధానాచార్యుని ఉద్బోధ

(ఆంధ్రభూమి విలేకరి)

పొన్నూరు సెప్టెంబరు 24

"వరకట్న దురాచారము అటు ధనికులను, ఇటు పేదలను సమానముగనే దహించి వేయుచున్నది. భారతీయ సంప్రదాయమున అతి పవిత్రమగు వివాహ సంస్కారము వరకట్న పిశాచగ్రస్తమై శ్మశానప్రాయమగుచున్నది. సంఘ సంస్కర్తలకు నిలయమైన ఆంధ్రదేశంలోని విద్యార్థులు యిప్పటికైనా మేల్కొని, ఈ దురాచారమును రూపుమాపవలసిన అవసరమెంతైనా ఉన్నదని, గత రాత్రి స్థానిక సంస్కృత కళాశాలలో జరిగిన వరకట్న నిషేధ ప్రచార సభకు అధ్యక్షత వహించిన, కళాశాల ప్రిన్సిపల్ శ్రీ ప్రభాకర శ్రీకృష్ణ భగవాన్ అన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు: హిందూ శాస్త్రమున "అల్లుని గౌరవించవలెను". అని ఉన్నది ఋగ్వేద సంహితలో "దీధిషిమ్ సువ్యనమ్" అనే "అల్లుని పూజించుచూ" అని అర్థము అని ఉన్నది పైగా అల్లుని శ్రీమన్నారాయణునిగా భావించి సాంస్కృతిక కార్యాదానం చేసున్నారు. నేడు మగవారు సంత పశువుల వలె "అమ్ముడు" అవడంతో, పురుష జాతి అవమానముల పాలైనది. సంఘ సంస్కరణభావములు ద్వార్థులలోకలిగినగాని ఈదురాచారము పోవదు; కాబట్టి విద్యార్థులు ఈ దురాచారములోని అనర్థాలను అవగాహన చేసుకొని సంఘ సంస్కరణ ద్వారా సైతిక విలువలను కాపాడుదురని ఆశిస్తున్నాను"

శ్రీయుతులు యస్. భావప్రసాద్ యస్. వైదులు, వరకట్న పిశాచము ప్రభుత్వ చట్టముల వలన కాదనీ, సైతిక పర్యవసానమే అని పాఠ్యమని అన్నారు కుమారి యం. సంపూర్ణలక్ష్మి "దురాచారము కారణంగా ఎందరో కన్యలు అకాల దురవస్థలకు, అవమానములకు ఆహుతి అగుచున్నారు. విద్యార్థులు ఈ పద్ధతికి స్వస్తి చెప్పి ఆదర్శప్రాయులు కావాలి" అని అన్నారు కుమారి కె. సీతమ్మ మాట్లాడుతూ కట్నాలు చెల్లించే కంటే కన్యలు కన్యలుగానే ఉండడం మంచిదని, కట్నమివ్వడము పుచ్చుకొనడమూ నీచమని శ్రీ లందరూ విద్యావంతులైనవారు ఈ సమస్య పరిష్కరింప బడగలదని అన్నారు.

సభలో యింకా కొందరు మాట్లాడిన అనంతరం శ్రీ వై. రామచంద్రమూర్తి వందన సమర్పణ చేశారు.

## పశ్చిమ గోదావరిలో ఎగువ ప్రాంత గ్రామాల జనాభా పరిస్థితి పరిశీలన

(ఆంధ్రభూమి విలేకరి)

తాడేపల్లి గూడెం, సెప్టెంబరు 24

ఎగువ ప్రాంతపు గ్రామాలలో జనాభా పరిస్థితులు పర్యవసిస్తాయని బలువురు చేసిన అభ్యర్థనలను పురస్కరించుకొని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ జి ఆర్ అయ్యర్, గ్రామముల పరిస్థితులను గురించి వెంటనే రిపోర్టులు పంపాలని ఆదేశించారు.

వీడు భూములు, పోరంబోకులు ప్రస్తుత ఖరీఫ్ తరుణంలో పాగులిడి కొనుగోలు చేసుకొని రావటంవల్ల, పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ భూమి యానము పాగులిడిలోకి రాలేదని విచారణవల్ల తెలుస్తోంది.

కొన్ని ప్రదేశాలలో వాణిజ్య పైరులు (చెరుకు మొదలైనవి) ఆహార పైరులు (ధాన్యము మొదలైనవి) లో వ్యత్యాసం కనిపిస్తోంది వీటిలో ఎగువ ప్రాంతాలలోని రాపులపాలెం పేద్దంకూడా ఈ జిల్లా దక్షిణ ప్రాంతంలోని డెల్టాలో పైరుల క్రమివ్యాధులు క్రిమి సంహారక క్రియలు జరిపినప్పటికి నష్టలేదని, ఎగువ ప్రాంత గ్రామాలలో జనావరి స్థితులు పర్యవసిస్తాయని రిపోర్టుల వల్ల తెలుస్తోంది.

రైతులందరు పశువుల కోసం ఎదురు చూస్తున్నారు. పర్యవసాలు అడపాతడపా కురిసే, పైరుల బ్యారులు అధికమౌతాయి.

ప్యాకేజి పథకం యొక్క పలితాలను పరిశీలించ వలసిన కర్తవ్యం ప్రభుత్వం పైన వుంది ప్యాకేజి పథకం వల్ల ఎక్కువ భూములు గల భూస్వాములే ప్రయోజనం పొందుతున్నారని పెక్కుమంది భావిస్తున్నారు.

* * *

ఏలూరు బాపట్ల డైవెడ చెరువు చిట్టెమ్మ అక్రమంగా నీటిమోటనులను పంపు విక్రయిస్తున్నందుకు పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ జి ఆర్ అయ్యర్, అధికారి నిర్మూలన చేయాలని ఉత్తరువులిచ్చారు రిటైర్డ్ అవరల్ ఆఫీసర్ శ్రీ జి వెంకటేశ్వరరావు అతనిపై నిర్బంధమంచి 31 నిముంటు దిన్నాలు స్వాధీనపరచుకున్నారు.

## ముదిరాజ్ నవయువక సంఘ ఎన్నికలు

నిజామాబాద్, సెప్టెంబర్ 24

ముదిరాజ్ నవయువక సంఘ సమావేశ యీ నెల 15 వ తేదీన శ్రీ యార్ల చినలింగయ అధ్యక్షతన జరిగింది. ఈ కింది వారిని 1963 - 64 సంవత్సరపు, కార్యనిర్వాహక సంఘానికి, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శ్రీ బి నరసయ్య, అధ్యక్షులు: శ్రీ ఎస్. గంగారెడ్డి, ఉపాధ్యక్షులు, శ్రీ యస్. నరసింహులు ప్రధాన కార్యదర్శి; శ్రీ పి. నారాయణ కార్యదర్శి శ్రీ ఎ గంగారాం, ఉపకార్యదర్శి శ్రీ యస్. పోచిటి, కోశాధికారి:

## ఖమ్మం జిల్లాలో పంచదార పంపకంలో జాప్యం

వైరా, సెప్టెంబరు 24

ఖమ్మం జిల్లాలో పంచదార పంపకం చాలా అసక్తవకగా సాగుతుంది సెప్టెంబరు నెలలోనూ ఇంతవరకు పంపిణీ జరుగలేదు గ్రామాల డీలరు ఆర్ డి. ఓ ఆఫీసుకు వెళ్ళి కూపన్లు అడుగగోలే, మీ మీ బాకు ఆఫీసులకు వెళ్ళి కూపన్లు అడుగుకోమని సమాధానం చెబుతున్నారు అదేవిధంగా బాకు ఆఫీసుకు వెళ్ళి అడగగా సూపరింటెండెంట్ రాలేదని సమాధానం చెబుతున్నారు.

## పెండరు నోటీసు

### మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

1962-1964 సంవత్సరానికి హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు వేమెలేరియల్ సు సవరించి చేసి దానికి సీలువేసిన పెండర్లు తీసుకోబడును.

పెండర్లను సీలువేసిన కవర్లలోవుంచి కార్పొరేషన్ "వేమెలేరియల్ సు సప్లయి చేయడానికి పెండర్" అని వ్రాయాలి. బయానా మొత్తంగా రు 200/-ను పబ్లిక్ గార్డెన్ బ్రాంచిలోవున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో గాని, మునిసిపల్ కార్పొరేషన్ ట్రెజరీలోగాని జమచేసి పెండరుతోపాటు పంపాలి. పెండరు స్వీకరించని పక్షంలో బయానా వాపసు చేయబడుతుంది.

పెండర్లు 7-10-63 వరకు తీసుకోబడును. 7-10-63 తేదీ మధ్యాహ్న

# కామరాజ్ పథకం "మంత్రదండం" కాదు

## కాంగ్రెస్ వాదులు చిత్తశుద్ధితో పని చేసినప్పుడే ఈ పథకం సత్ఫలితాలివ్వగలదని మొరార్జీ వివరణ

అహమదాబాద్, సెప్టెంబర్ 24

కామరాజ్ పథకం తుణమాత్రంలో కాంగ్రెస్ సంస్థలోని రుగ్మతలన్నీ మటుమాయం చేయగల ఒక "మంత్రదండం" కాదనీ కాంగ్రెస్ వాదులు తమ ముఖ్య తత్వాలకు స్వస్తిచెప్పి మనస్సులో ఏ విధమైన దాపరికమూ లేకుండా చిత్తశుద్ధితో పని చేసినప్పుడు ఈ పథకం ఒక శక్తిమంతమైన "ఆయుధ"వలె దేశంలో "అపూర్వ సంఘటన"లను సృష్టించగలదని కేంద్ర ఆర్థిక శాఖ మాజీమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు ఇక్కడ అన్నారు.

కామరాజ్ పథకాన్ని ఎ.ఐ.సి.సి. సమర్థించడం విషయాన్ని కాంగ్రెస్ వాదులు గుర్తుచేసుకోవాలని ఇప్పుడు ఈ పథకంలో లోటుపాట్లను వెదకడానికి యత్నించడం సమంజసం కాదని ఆయన అన్నారు.

కామరాజ్ పథకాన్ని అనుసరించి పదవీ పరిత్యాగం చేసిన రాదని ప్రధానిని సర్వవిధాల సముచితమని శ్రీ మొరార్జీ సమర్థించారు.

ప్రస్తుత పరిస్థితిలో నెహ్రూ ప్రధానిగా కొనసాగవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని శ్రీ మొరార్జీ అన్నారు.

## ఆబ్కారీ కంట్రాక్టర్ రిట్ పరిశీలనకు స్వీకరణ

(ఆంధ్రభూమి వితరణ)

హైదరాబాద్, సెప్టెంబర్ 24

క్రిందటి నెల 26న జరిగిన ఆబ్కారీ వేలంలో తాను పాల్గొనకుండా ప్రభుత్వంగైకొన్న చర్యలను వేరదంటూ శ్రీ కె. శ్రీరాములు, నగరంలోని తదితర ఆబ్కారీ కంట్రాక్టర్లు దాఖలుచేసిన రిట్ పిటిషన్ ను హైకోర్టు వ్యాయమూర్తి విచారణకు స్వీకరించారు.

తాము ప్రస్తుతం కంట్రాక్టర్లుగా ఉన్నట్టు పిటిషనర్లు పిటిషన్ లో తెలిపారు. రిటెన్యూ కోర్టు యిచ్చిన ఆదేశంపై ఆబ్కారీ శాఖ డిప్యూటీ కమిషనర్ 1960-61లో ఆ తర్వాత బాకీ పడ్డారన్న కారణము చూపి తాము వేలంలో పాల్గొనకుండా చేసారన్నారు వేలములో పాల్గొనడానికి హాలు టిక్కెట్లు కొని హాలులోకి వచ్చే వరకు ఈ అవకాశం గురించి తమకు తెలియదని పిటిషనరు రిట్ లో పేర్కొన్నారు.

[illegible] యాపాంద చేసి వేరొకరికి వెళ్లిదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు వ్యాయమూర్తి శ్రీ ఎల్లోపే రిట్ పిటిషన్ ను విచారణకు అనుమతిస్తూ వేలంలో చెల్లిన పాట పార్టీకు మంజూరు అయిన కాలము నిలువుపరచాలన్న పిటిషన్ విచారణను వచ్చేగురువారం వాటిపాయిదా వేసారు

పిటిషనర్ తరపున శ్రీ ఎ భుజంగ రావు కోర్టుకు హాజరై వారు గవర్నమెంటు ప్లీడరు తరపున శ్రీ ఇ కళ్యాణరాం పిటిషన్ నోటిఫికేషన్ తీసుకొన్నారు.

## ఆదిలాబాద్ హైస్కూల్ విద్యార్థుల సమ్మె

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 24

ఆదిలాబాదు బహుళార్థ సాధక ఉన్నత పాఠశాలలోని తెలుగులోధిలా కామాగల తరగతులకు చెందిన మనూరు 200 మంది విద్యార్థులు నిన్న ఈ రోజు తరగతులనుండి గైర్ హాజరయినట్లు తెలుస్తున్నది ఇప్పుడున్న హెడ్ మాస్టరును బదిలీ చేయాలనీ, గ్రంథాలయానికి కొత్త పుస్తకాలను కొనాలని, ఒక రేడియోను ఏర్పాటు చేయాలన్నవి విద్యార్థుల కోరికలలో కొన్ని

నెలకు బడిన జాబితాలవారికి ఫీజు మినహాయింపు ఒక ఉపాధ్యాయుని బదిలీ తీసుకు వారికిచ్చిన ఉత్తరువుల ఉపసంహరణ కూడా వీరు కోరుతున్నారు.

నేడు విద్యార్థులందరూ నిరాహారదీక్షలు చేస్తూ పట్టణంలో ఊరేగింపు జరిపి హైస్కూలు గేటువద్ద పికెటింగ్ చేశారని కూడా తెలుస్తున్నది.

## రేపే నగర బహిరంగ సభలో శ్రీ చవాన్ ప్రసంగం

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (ఎన్.ఎస్.ఎస్)

ప్రజాపరిషత్ కోఠీలో ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటలకు జరిగే బహిరంగ సభలో కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వై బి చవాన్ ప్రసంగిస్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కూడా సభలో ఉపన్యసిస్తారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సభకు అధ్యక్షత వహిస్తారు.

Printed by K. R. Pattabhiram, B.A for the Proprietors at the Deccan Chronicle Press 36 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, M.E., Editor: Gora Sastry.

## హెచ్చు న్యూస్ ప్రింట్ సరఫరాకు విజ్ఞప్తి

శ్రీనగర్ సెప్టెంబర్ 24 (పి.టి.ఐ)

వార్తాపత్రికలకు అదనంగా న్యూస్ ప్రింట్ లభించవలసిందని కేంద్ర ప్రభుత్వానికి ఇండియన్ ఈస్టర్న్ న్యూస్ పేపర్ సొసైటీ విజ్ఞప్తి చేసింది

ఈ సంఘ కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమైనది

గత మూడేళ్ళలో మా న్యూస్ ప్రింట్ కొరత కారణంగా వార్తా పత్రికల పుటలసంఖ్యను తగ్గించవలసి రావడమే కాక ప్రజలకుకూడా తగ్గించవలసి వచ్చినదని ఈ కార్యవర్గం తీర్మానం ఆమోదించింది. ఈ తీర్మానాన్ని నేడు విడుదల చేసారు.

ప్రయివేటు రంగంలో న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీలను నెలకొల్పడం కాని లేక ప్రభుత్వరంగ పరిశ్రమలో అదనపు ఉత్పత్తి పథకాలు రూపొందించడము కానీ ఇంకా జరగలేదని కార్యవర్గం తన తీర్మానంలో పేర్కొన్నది.

ప్రజల అవసరాన్నత పెచ్చుతున్న కొద్దీ వార్తా పత్రికలుకూడా అధికంగా అవసరమవుతాయాని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

# దేశంలో తయారైన రేడార్ యంత్రాలు

## త్వరలో [illegible] సంస్థ వాగలవని శ్రీ భగవంతం ప్రకటన

బెంగళూరు సెప్టెంబర్ 24యు ఎన్ ఐ

ప్రభుత్వ యాజమాన్యంలో నడుస్తున్న భారత్ ఎలక్ట్రానిక్స్ సంస్థ తయారుచేసిన ఒక రకం రేడార్ పరికరాలు మరతణభాళుకుత్వరలోనే సరఫరా చేయ డగలవని సంస్థ చైర్మన్ శ్రీ ఎస్ భగవంతం నేడిక డ విలేకరులతో అన్నారు.

మరింత మన్నికగల రకం రేడార్ యంత్రాల తయారీకి వీలుగా ఈ సంస్థ శాలూరు పరిశోధనా, అభివృద్ధి విభాగాన్ని పటిష్టం చేయడం జరుగుతున్నదని ఆయన చెప్పారు.

### వైర్ లెస్ పరికరాల తయారీ

పర్వత ప్రాంతాలలో ఉపయోగించే ఒక ముఖ్యమైన రకం వైర్ లెస్ పరికరాన్ని కూడా సంస్థ రూపొందించినదని ఆయన వెల్లడించారు. దీని ఉత్పత్తి త్వరలోనే ప్రారంభమవుతుంది, తర్వాత మరిత మన్ని పురకం వైర్ లెస్ యంత్రాలు తయారు చేసారు.

ఈ సంస్థ ఉత్పత్తి చేస్తున్న పరికరాలలో 80 శాతం రక్షణశాఖకు, తక్కినవి పోలీసు రైల్వే, తంతితపాలా శాఖలకు సరఫరా అవుతున్నాయని అన్నారు. వచ్చే సంవత్సరం ఉత్పత్తిలక్ష్యాన్ని అరుకోట్ల మేరకు హెచ్చిస్తూ వస్తామన్నారు.

ఫ్యాక్టరీ ప్రారంభించి నప్పటినుండి గత తొమ్మిదేళ్ళలో ఉత్పత్తి విక్రయం రెండంకెలుగా లాభాలు మమారు వాలుగురెట్లు పెరిగినాయని లోటు పూర్తిగా పూడ్చుకొనిపోయి భవిష్యత్తు ఆశాజనకంగా ఉన్నదని అన్నారు.

## ఇబ్సన్ లేఖలు

ఆస్లో, సెప్టెంబర్ 24

ప్రసిద్ధ నాటక రచయిత ఇబ్సన్ వ్రాసిన అనేక లేఖలు, ఆస్లోలోని ఒక శిథిల గృహంలో దొరికినవి ఈ లేఖలను ఆయన తన 63వ సంవత్సరంలో వ్రాసినట్టు తెలుస్తున్నది.

## గురజాడపై యునిలిట్ ప్రత్యేక సంచిక

### రాష్ట్ర గవర్నర్ ఆవిష్కరణ

(ఆంధ్రభూమి పత్రినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 24

బాలాయణగూడా వై.యం.సి.ఎ. హాలులో నేడు సాయంత్రం జరిగిన సభలో, ప్రఖ్యాత తెలుగుకవి గురజాడ అప్పారావు శతాబ్ద్యుత్సవం సందర్భంలో ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రచురించిన యునిలిట్ ప్రత్యేక సంచికను రాష్ట్రగవర్నర్ శ్రీ ఎస్.యం.శ్రీనగేశ్ ఆవిష్కరించారు విద్యామంత్రి శ్రీ పి వి జి రాజు సభకు అధ్యక్షత వహించారు.

ఈ ప్రత్యేక సంచికలో గురజాడ ఆంగ్ల రచనలు ఆయన తెలుగురచనల ఆంగ్లానువాదాలు ఉన్నవి.

గవర్నర్ శ్రీ నగేశ్ తమ ప్రసంగంలో గురజాడ ప్రతిభా విశేషాలను ప్రస్తావిస్తూ సాహితీరంగంలో ఆయన తరచిచూడని విషయమంటూలేదన్నారు రచయితలకు ఉద్దీపన శక్తి కలిగించే వ్యక్తిగా గురజాడను అభివర్ణించారు.

సభా ప్రారంభంలో ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతి శ్రీ పోతుకూచి సాంబశివరావు అతిథులకు స్వాగతం చెప్పి తమ సంస్థ చేస్తున్న కృషిని సంక్షిప్తంగా వివరించారు శ్రీ అబ్బూరి రామకృష్ణరావు గురజాడ జీవితం ఆయన రచనలను గురించి ప్రసంగించారు. శ్రీ రజనీకాంతరావు గురజాడ వ్రాసిన కొన్ని పద్యాలను సభలో చదివారు.

## పాక్ స్వతంత్రాలు అన్ని దేశాలకు సువిదితమే

### కాశ్మీర్ ప్రధాని బక్షీ వివరణ

శ్రీనగర్, సెప్టెంబర్ 24

పాకిస్తాన్, చైనాల వల్ల దండయాత్ర ప్రమాదం ఉన్నప్పటికీ, కాశ్మీర్ రాష్ట్రం అభివృద్ధి రంగంలో ఇతోధిక ప్రగతిని సాధిస్తూ ఉన్నదని, బక్షీ గులామ్ మహమ్మద్ నిన్న ఇక్కడ అన్నారు.

ఇండియన్ అండ్ ఈస్టర్న్ న్యూస్ పేపర్ సొసైటీవారు ఏర్పాటుచేసిన అల్పాహార విందులో ప్రసంగిస్తూ శ్రీబక్షీ గులాం మహమద్ పై విధంగా అన్నారు, కాశ్మీర్ ప్రజలు ఇండియాకు అండదండగా నిలచి, దేశరక్షణ కోసం ప్రాణాలు త్యజించి అయినా పొరాడగలరని శ్రీ బక్షీ ఉద్ఘాటించారు. శ్రీ బక్షీ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"పాకిస్తాన్ లో పరిస్థితులు ప్రపంచంలో అన్ని దేశాలవారికి తెలిసినవే పాకిస్తాన్ పార్శ్వభాగాన్ని ప్రతివత్తి ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ ది కాని, ప్రజలది కాదన్న విషయ అందరికీ విదితమే.

ప్రజల ప్రాథమిక హక్కులను పరిరక్షించగల రాజ్యాంగం పాకిస్తాన్ లో లేదు.

ఈ వాదు కూడా పాకిస్తాన్ రేడియోలో ప్రతినిత్యం కాశ్మీర్ సమస్యను పురస్కరించుకుని ఇండియాపై చేసే దుష్ప్రచారమే వివరిస్తూ ఉంటుంది అయితే తన ప్రచారం పట్ల నిరర్థకతను ప్రచారమవే విషయం కూడా పాకిస్థాన్ కు తెలుసు.

## శరత్ భవన

(1వ పేజీ తరువాయి)

రచయితలు సాహితీవేత్తలూ ఈ ఉత్సవానికి హాజరైనారు.

రాజకీయ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్నప్పటికీ ప్రజలలో రాజకీయ చైతన్యం లగడానికి పరోక్షంగా శరత్ బాబు సేవ చేశారని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ తోహార్లు సమర్పించారు.

మన సమాజాన్ని పునరుద్ధరించడానికి కంకణబద్ధులైనట్టుకొన్న వివేకవంతుడు శరత్ అని ఆయనఅన్నారు.

బంకిమ్ చంద్ర రవీంద్రనాథ్ శరత్ చంద్రవంటి ప్రసిద్ధ సాహితీ వేత్తలకు పశ్చిమ బెంగాల్ జన్మభూమిని పేర్కొంటూ, వంగసాహిత్యంలో ఎనలేనివంటి ప్రముఖులు పెక్కుమంది ఆదర్శ విచక్షణల రాష్ట్రపతి తమ ఆశాభావం ప్రకటించారు.

శరత్ చంద్ర ఉల్కవంటి వారని, అయితే ఉల్కవలెకాక జీవితాంతం ప్రతిభా సంపత్తితో ప్రకాశించారని శ్రీ హుమాయున్ కబీర్ తోహార్లు సమర్పించారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

## కలకత్తా హర్తాళ్

(1వ పేజీ తరువాయి)

చేసారు.

కొన్ని స్వల్పమైన సంఘటనలను తప్పిస్తే ఈ సమ్మె ప్రశాంతంగా జరిగిపోయింది.

నగరంలో రెండు ప్రయివేటు కార్లపై కొన్ని బస్సులకొట్టారనే ఆరోపణపై ఇద్దరిని అరెస్టుచేశారు. సమ్మెనమాప ముసలమానంపరిజాదవ్ పూర్ సేవన్ వద్ద రైళ్ళరాకపోకలకు అంతరాయం కలిగించినందుపై ఆరుగురిని అరెస్టు చేశారు.

ఎటువంటి సంఘటనలు జరగకుండా నివారించే నిమిత్తం అనన్ పాల్ పట్టణంలో ఎనిమిది మంది ప్రజా సోషలిస్ట్ కార్యకర్తలను అరెస్టుచేసినట్టు ఇక్కడకు వార్త చేరింది అయితే వీరిని తరువాత జామీనుపై విడుదల చేసారు. దుర్గాపూర్ లో ముగురిని అరెస్టు చేసినట్టు వార్తలు చేరాయి.

24 పరగణాలలోని ఒక జనము మిల్లు కార్మికులపై కొంతమంది రాళ్ళు రువ్వినట్లు వార్తలొచ్చాయే పోలీసులు తక్షణమే వెళ్ళి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

హౌరా జిల్లాలో నికలమిల్లు ఆఫీసుగదిలోకి కొంతమంది ప్రవేశించికొన్ని సామగ్రి ధ్వంసంచేసినట్లు వార్త చేరింది. దీనిలో ఏ మిల్లును మూసివేసారు.

పోల్టాసెక్షన్ లో రైలు మార్గంపై పైకాయించిన 30 మందినిఅరెస్టుచేశారు.

ఈశాన్య రైల్వే హౌరా పెక్ లో రైళ్ళ రాకపోకలు దాదాపు మామూలుగానే జరిగాయని రైల్వే వర్గాలవారు అన్నారు. ఆగ్నేయ రైల్వే లో మాత్రంపెక్కువోట్లరైళ్ళను ఆపివేసారు

కలకత్తా పరిసరాలలోని పరిశ్రమలలో 25 శాతంముంది 75 శాతం వరకూ కార్మికులు హాజరైనారు. ముఖ్యమైన రవాణా మార్గాలు సజీవంగానే పోయినప్పటికీ ప్రభుత్వపాలిత కార్యాలయాలకు ఉద్యోగులు తక్కువ మంది మాత్రమే హాజరయ్యారు.

కలకత్తా స్టాక్ మార్కెట్ అధికారికంగా తెరచి ఉన్నప్పటికీ వ్యాపారం మాత్రం జరగలేదు.

తమ పిలుపు నందుకుని బారాక్ పూర్ లో పశ్చిమ బెంగాల్ ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు ప్రజ అను అభినందించారు.

## నాయకుల ఎన్నిక

(1వ పేజీ తరువాయి)

వారాంతంలో ఇక్కడ సమావేశం కావచ్చు. ఈ రాష్ట్రాల లేజిస్లేచరీ కాంగ్రెస్ పార్టీల కొత్త నాయకులు రాజధాని రోజులలో ఇక్కడకు వస్తారు.

తక్కువమంది సభ్యులతో కట్టుదిట్టమైన మంత్రివర్గాలను ఏర్పాటు చేయవలసినదని కోరుతూ ప్రధాని నెహ్రూ కాంగ్రెస్ అధ్యక్షులు ఉభయులూ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఇదివరకే లేఖలు వ్రాశారు.

కొత్తగా ఎన్నికైన నాయకులు ఏ వర్గానికో కాక పార్టీ మొత్తానికే ప్రతినిధులుగా వ్యవహరించగలరని ఎ.ఐ.సి.సి. ప్రతినిధి అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక కార్యక్రమాన్ని నిర్ణయించే నిమిత్తం వచ్చేనెల మూడవ వారంలో వర్కింగ్ కమిటీ సమావేశం జాగలదని ఎ. ఐ. సి. సి వర్గాలద్వారా తెలుస్తున్నది.

అవసరమైతే అధ్యక్షుని ఎన్నిక డిసెంబరు తరంభంలో జరుగుతుంది.

## శ్రీభక్తవత్సలం ఎన్నిక

మద్రాసు, సెప్టెంబరు 24

మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచరీ పార్టీ నూతన నాయకుడుగా ఆర్థిక మంత్రి శ్రీ యం. భక్తవత్సలం నేడు ఎన్నికైనారు.

నేటి మధ్యాహ్నం జరిగిన పార్టీ రహస్య సమావేశంలో నూతన నాయకుని ఎన్నిక జరిగింది.

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు తరపున పరిశీలకురాలుగా శ్రీమతి ఇందిరాగాంధీ సమావేశానికి హాజరైనారు.

శివగంగా నియోజక వర్గానికి చెందిన కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ ఆర్. వి. స్వామినాథన్ కూడా పార్టీ నాయకత్వానికి అభ్యర్థిగా పోటీ చేసినట్లు తెలుస్తున్నది. శ్రీ భక్తవత్సలానికి 138ఓట్లు, శ్రీ స్వామినాథన్ కు 21 ఓటు వచ్చినట్లు తెలుస్తున్నది. రహస్యబ్యాలెట్ ద్వారా ఓటింగ్ జరిగింది.

నాయకత్వానికి పోటీ ఉంటుందని ముందు ఎవరూ అనుకోలేదు. కాని తీరా చివరకు శ్రీ స్వామినాథన్ పోటీ చేయడం పలువురికి ఆశ్చర్యం కలిగించింది

రహస్య బ్యాలెట్ ద్వారా ఓట్లు లెక్కింపు జరిగిన తరువాత శ్రీమతి ఇందిరా గాంధీ, శ్రీ భక్తవత్సలం పార్టీ నాయకుడుగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

నాయకత్వానికి పోటీచేసిన అభ్యర్థులు ఓట్లకు ఓటింగులో పాల్గొనలేదు

మొత్తం కాంగ్రెసు శాసన సభ్యులు 172 మంది లోను, 168 మంది సమావేశానికి హాజరైనారు

శ్రీ భక్తవత్సలం పేరును శ్రీ కామరాజ్ నాడార్ ప్రతిపాదించగా, సహకారశాఖ మంత్రి బ్రిగేడియర్ బలవంతరావు గారు

శ్రీ స్వామినాథన్ పేరును తిరువెల్లి శాసనసభ్యుడు శ్రీ కోసలీ రామ్ ప్రతిపాదించారు. సేలం శాసన సభ్యుడు శ్రీ టి.యస్. కలియన్నన్ ఆయన పేరును బలపరిచారు.

అంతకుముందు శ్రీ కామరాజ్ నాడార్ పార్టీ నాయకత్వానికి ఇచ్చిన రాజీనామాను శాసనసభ పక్షం ఆమోదించింది.

## ఒరిస్సా మంత్రివర్గం రాజీనామా సమర్పణ

భువనేశ్వర్, సెప్టెంబర్ 24 (పి.టి.ఐ)

ఒరిస్సా మంత్రివర్గం రాజీనామాను ముఖ్యమంత్రి శ్రీ బి పట్నాయక్ చేటి పాయింత్రం గవర్నర్ కు సమర్పించినట్టు అధికారికంగా ప్రకటించారు.

నూతన మంత్రివర్గం ఏర్పాటయే వరకూ ముఖ్యమంత్రిగా కొనసాగవలసిందని గవర్నర్ డాక్టర్ హెచ్.ఎన్. కుంజ్రూ కోరినట్టు శ్రీ పట్నాయక్ అంగీకరించినట్టు రాజ్ భవన్ నుండి వెలువడిన ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ఒరిస్సాలో మధ్యాంతర ఎన్నికలు జరిగిన అనంతరం 1961 జూన్ 23వ తేదీన శ్రీ పట్నాయక్ మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసారు.

## రాధాకృష్ణన్ కలకత్తా రాక

కలకత్తా సెప్టెంబర్ 24

రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడు ఢిల్లీ నుండి ఇక్కడికి విమానంలో వచ్చారు. ఆయన ఒక రోజుపాటు కలకత్తాలో ఉంటారు.

పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీమతి పద్మజా నాయుడు ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, చీఫ్ సెక్రటరీ ఆర్. గుప్తా, తదితరులు రాష్ట్రపతికి డమ్ డమ్ విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు.

26 వ వారం : బసంత్‌లో
రాజరాజేశ్వరి–వరంగల్
రోజు : 2–00 6–00 9–45
లలితాశివజ్యోతి వారి
లవకుశ

ఇప్పుడు లభిస్తున్నాయి....
PHILIPS
ఫిలిప్స్ రేడియోలు
రు. 35/- మాత్రమే
(11 నెలసరివాయిదాలు)
ఫిలెట్టా-బి 3 సి ఎ 17 యు
5 వాల్వులు - 3 బ్యాండ్లు
ముందుగానే ఏమీ చెల్లించనవసరం లేదు
ఈ సదుపాయం సెప్టెంబర్ 30 వరకే
ఆ తర్వాత పొడిగించబడదు
మీ ఫిలిప్స్ రేడియో డీలరును అడగండి!
ఎమ్‌సన్ ఇంజనీరింగ్ కార్పొరేషన్
142, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్
ఫోన్ : 72232

వెండితెర వెలుగుతార వైజయంతీమాల చెప్పడం
"కొత్త కొత్త రుచులు కల్పించింది న్యూట్రిన్"
"మేము తినడానికి, అతిథులకు ఇవ్వడానికి, మా యింట ఎప్పుడు న్యూట్రిన్ మిఠాయిలు ఉంటాయి. ఇతర మిఠాయిల కంటే న్యూట్రిన్ ఎంతో శ్రేష్ఠమని నా దృఢ నమ్మకం"

న్యూట్రిన్ కన్జ్యూమర్స్ కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్
NC-85
ఫొటో : వి. వి. ఎస్. వారి "లడ్కీ" చిత్రంనుంచి.
గుజరాత్, మహారాష్ట్ర లోక సోల్ డిస్ట్రిబ్యూటర్లు (గ్రేటర్ బాంబే మినహా) :
* బ్రిటన్ ట్రేడింగ్ కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్ * మెర్కంటైల్ ఛాంబర్స్, గ్రాంట్ రోడ్, బొంబాయి-1
సబ్ డిస్ట్రిబ్యూటర్లు * మెసర్స్ లాలాం టూమయ్య అండ్ కో, మంచిర్యాల * మెసర్స్ మనోలాల్ మోహన్‌లాల్ కామాటి * మెసర్స్ మూసా అబ్దుల్లా సుమర్, కిజామాబాద్ * మెసర్స్ నరేంద్రం శంకరయ్య అండ్ సన్స్, కొత్తగూడెం * మెసర్స్ శ్రీ విష్ణుకలర్ కంపెనీ, వరంగల్.
ఏజంట్లు : జి. సఫారీ అండ్ సన్స్, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాద్ ఎ.పి.

# హనుమకొండ పాఠశాలకు వారం రోజుల సెలవు ప్రకటన

## విద్యార్థుల సమ్మె ఫలితం

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాదు, సెప్టెంబర్ 24

హనుమకొండలోని బహుళార్థ సాధక ఉన్నత పాఠశాల విద్యార్థులు గత శనివారం నుండి సమ్మె చేస్తున్నందున అధికారులు కేటిను డి ఒక వారంరోజుల వరకు ఈ పాఠశాలకు సెలవు ప్రకటించారు.

ఒక ఉన్నత తరగతి విద్యార్థిని ఒక ఉపాధ్యాయుడు చెంపదెబ్బ కొట్టవందుకు ఆయన క్షమాపణ చెప్పుకోవాలని కోరుతూ వీరు తరగతులనుండి గైర్ హాజరు అయ్యారని ఇక్కడకు చేరిన అధికార వార్తలవల్ల తెలుస్తున్నది.

12వ తరగతిలో చదువుతున్న ఈ విద్యార్థి ఒక వారం రోజులుగా హోంవర్కు చేయడంలేదనీ, గత 12వ తేదీన దడ అలవాట్లుమానివ,వారికి లభిస్తున్న సమయాన్ని సద్వినియోగం చేసుకోమని ఆ తరగతి ఉపాధ్యాయుడు హితబోధ చేస్తుండగా ఈ విద్యార్థి నన్ను వాడనీ దానిపై ఆయనకు కోపంవచ్చి అతని చెంపదెబ్బ కొట్టారనీ తెలుస్తున్నది ఆ సంఘటనతరువాత ఆ విద్యార్థి జ్వరంతో ఉన్నాడు. కాని మరుసటి రోజుపాఠశాలకు వైద్యుడుచేయించుకొనినిమిత్తం ఒకరోజులు సెలవు కావాలని దరఖాస్తు పంపించాడు.

ఆ విద్యార్థి వైద్యంచేయించుకుంటున్నాడనీ ప్రమాదమేమీలేదనీ తెలుస్తున్నది.

గత శనివారం నాడు ఈ పాఠశాలకు చెందిన సుమారు వెయ్యి మంది ఉపాధ్యాయుడు అపరాధం చెంపదెబ్బ కొట్టినందుకు నిరసించి, ఆయన క్షమాపణ చెప్పుకోవాలని తరగతులకు వెళ్ళడం మానివేశారు.

హెడ్ మాస్టర్, తదితర ఉపాధ్యాయులు చెప్పిన మాటలను విద్యార్థులు నిరాకరించారు. వారిలో మధ్యమిక ఉన్నత పాఠశాల, సమగ్ర ఉన్నత పాఠశాల విద్యార్థులు కూడా విరితోజేరారు. మొత్తంలో వీరు 8 రోజుల రవాణా ఖర్చులేవక మిమ్మలమీద రెండు ప్రైవేటు కార్లమీదరాళ్ళు రువ్వారని తెలుస్తున్నది.

చౌరాహాలులోని పార్కులో ఈ విద్యార్థులు మాటేశారు సోమవారం లోగా ఆఉపాధ్యాయుడు క్షమాపణ అడగాలనికోరారు.

సోమవారంనాడు విద్యార్థులందరూ సరిగా వేళకు అసెంబ్లీ హాలుకు వచ్చారు ఆ తరగతి ప్రతినిధి ప్రాంతీయ విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరును కలిసి ఆ ఉపాధ్యాయుడు క్షమాపణ అడిగి ఇకముందెన్నడు అటువంటి తప్పు చేయనని హామీ నమ్మివ్వాలని కోరారు.

దర్యాప్తు జరిగిన మీదట ఆ ఉపాధ్యాయునిపై తగు చర్య తీసుకోబడగలదని ఆ విద్యార్థికి ఉత్తమ వైద్య సహాయం ఒసగబడుతుందనీ తాను కార్యదర్శి వహిస్తానని విద్యార్థులందరు తమ తరగతులకు హాజరుకావాలనీ డిప్యూటీ డైరెక్టరు చెప్పారు.

అయినప్పటికీ గ్రామాంతరం వెళ్ళిన తమ ప్రెసిడెంటు తిరిగివచ్చే వరకూ ఏ నిర్ణయం తీసుకోకుండా తరగతులకు గైర్ హాజర్ కావటానికే విద్యార్థులంతా నిశ్చయించుకున్నారని తెలుస్తున్నది.

ఈ రోజు లగాయతు ఒక వారం రోజుల వరకు విద్యార్థికారులు ఈ పాఠశాలకు సెలవు ప్రకటించారు.

పరిస్థితి అదుపులో ఉన్నట్లు పోలీసులు చెప్పుతున్నారు.